మనసులోమాట
KANCHARLA
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం 23 మే 2026
పేజీలు : 16

2లో

మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

- సోషల్ మీడియా ఫోటోలు వైరల్ చేస్తానంటూ బెదిరింపులు చేసిన నిందితుడు.
- కేసు నుంచి తప్పించేందుకు సహకరించిన మహిళా అధికారిణి అరెస్ట్.
- పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి లోతైన దర్యాప్తు చేపట్టిన పోలీసులు
- మైనర్ బాలలపై నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.

ర్యాంకుల మాయాజాలం... ఫీజుల దోపిడీ... టీచర్లపై ఒత్తిడి!

- పాదలకూరులో శ్రీ చైతన్య స్కూల్‌పై తీవ్ర ఆరోపణలు
- ఇతర బ్రాంచ్ మార్కులను స్థానిక బ్రాంచ్ ఫలితాలుగా ప్రచారం..?
- ఉపాధ్యాయులపై అడ్మిషన్ టార్గెట్లు --- స్పందించని అధికారులు
- జీఎస్టీ పేరుతో అధిక వస్తువులు
- క్వాలిఫికేషన్ లేని టీచర్లు

2లో

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 22: శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ కు చెందిన పొదలకూరు బ్రాంచ్‌పై పట్టణ ప్రజలు, తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇతర ప్రాంతాల బ్రాంచ్‌లలో వచ్చిన అత్యుత్తమ మార్కులను పొదలకూరు బ్రాంచ్ విద్యార్థుల ఫలితాలుగా చూపిస్తూ పాఠశాల ఎదుట భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఆ స్థాయి ఫలితాలు రాకపోయినా, "మన పిల్లలు కూడా ఇలాంటి ర్యాంకులు సాధిస్తారు" అనే ఆశతో తల్లిదండ్రులను ఆకర్షించే ప్రయత్నం జరుగుతోందని పలువురు

బీజేపీ నేతలను ఇబ్బంది పెడుతున్న జేసీ తీరుపై చర్యలు తీసుకోవాలి: పాపారెడ్డి

- వాకాడులో అధికారుల తీరుపై మండిపడ్డ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి
- ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులతో నెట్టిస్తారా?.. వేదికపైనే అధికారులను నిలదీసిన పాపారెడ్డి!
- "ప్రధానమంత్రి మోడీ ఫోటో ఎక్కడ?".. అధికారులను నిలదీసిన నాయకులు!
- తిరుపతి జిల్లా అధికారులు పక్కనే ఉన్న నెల్లూరు జిల్లాను చూసి పనితీరు నేర్చుకోవాలి: బీజేపీ నేత హితవు!
- ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వ భాగస్వామ్య పక్షాల నాయకులంతా ఒక్కటిగా నిలబడాలి! - రాజకీయ విశ్లేషకులు

మిగతా 11లో

బూత్ లెవెల్ ఏజెంట్ పదవి కాదు..

కీలక బాధ్యత : రామ్ కుమార్ రెడ్డి

16లో

16లో

ఓటర్ల జాబితా సవరణ సమయంలో బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి

- ఓటర్ల జాబితా సవరణ సమయంలో బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి
-- తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి

మహిళ సాధికారతే సమాజ పురోగతికి నిజమైన పునాది, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు

- మహిళ సాధికారతే సమాజ పురోగతికి నిజమైన పునాది, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు

2లో

ర్యాంకుల మాయాజాలం...

ఫీజుల దోపిడీ... టీచర్లపై ఒత్తిడి!

మండిపడుతున్నారు. "ఇది విద్య పేరిట మోసం కాదా?" అంటూ ప్రశ్నిస్తున్నారు.ఇదే కాకుండా, వేసవి సెలవుల సమయంలో కూడా ఉపాధ్యాయులను రాత్రి 9 గంటల వరకు తిప్పుతూ అడ్మిషన్ల కోసం టార్గెట్లు విధిస్తున్నారని సమాచారం. అడ్మిషన్లు తీసుకురాకపోతే ఉద్యోగ భద్రతపై భయం కలిగించేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పలువురు ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని చెబుతున్నారు.ఇటీవల ఈ సంస్థలో పనిచేసిన ఓ ప్రిన్సిపాల్ సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న ఘటనను స్థానికులు గుర్తుచేస్తూ, "అక్కడి పని ఒత్తిళ్లు ఎంత తీవ్రంగా ఉంటాయో ఆ ఘటనతోనే అర్థమవుతోంది" అని అంటున్నారు. ఇప్పుడు అదే పరిస్థితి టీచర్లపై కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు.మరోవైపు పుస్తకాల ఫీజులు, స్కూల్ ఫీజులు పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చేశారు" అంటూ మండిపడుతున్నారు.

ఈ వ్యవహారాలపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేదని, విద్యాశాఖ అధికారులు వెంటనే దృష్టిసారించి పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

"విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు"పాఠశాలలు నిజాయితీతో విద్య అందించాలి గానీ, ఫ్లెక్సీల మాయాజాలంతో తల్లిదండ్రులను మోసం చేయకూడదని ప్రజలు కోరుతున్నారు. ర్యాంకుల ప్రచారాలు చేసి అమాయక తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. డిన్,ఇన్చార్జీలు, ఇష్టం వచ్చినా క్వాలిఫికేషన్ లేకపోయినా టీచర్లను నియమించి పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారనిఆరోపణలు ఎన్నో ఉన్నాయి.

కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

ముంబయి,మే22 కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఆర్‌బీఐ ఏటా మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఈ మొత్తం ఊరట కల్పించే అంశం. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డు డైరెక్టర్లు నిర్వహించిన 623వ సమావేశంలో డివిడెండ్ చెల్లింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఈ స్థాయిలో డివిడెండ్ చెల్లించడం ఇదే తొలిసారి. దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, భయాందోళనల ముప్పును సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశ, విదేశీ సెక్యూరిటీలపై వడ్డీ, సేవలపై రుసుములు, కమీషన్లు, విదేశీ మారకపు ద్రవ్యం లావాదేవీలపై లాభం, అనుబంధ సంస్థల నుంచి ప్రతిఫలం రూపేణ ఆర్‌బీఐకు ఆదాయం లభిస్తుంది. కరెన్సీ నోట్ల ముద్రణ, డిపాజిట్లు-రుణాలపై వడ్డీల చెల్లింపులు, సిబ్బంది జీతభత్యాలు-పింఛన్లు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, ఆకస్మిక పరిస్థితులు- తరుగుదలకు కేటాయింపులు వంటి వ్యయాలు ఉంటాయి. ఈ ఆదాయ, వ్యయాల మధ్య తేడానే మిగులు నిధులుగా వ్యవహరిస్తారు. ఈ మిగులు నిధులను కేంద్రానికి ఏటా బదిలీ చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో ఖజానాకు రూ.3.16 లక్షల కోట్లు సమకూరుతాయని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది.

మహిళ సాధికారతే సమాజ పురోగతికి నిజమైన పునాది, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 22 మహిళల భద్రత, మహిళ సాధికారత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమంలో భాగంగా రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజులమండ్యం ఆర్‌పీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ మహిళ సాధికారత అనేది కేవలం ఒక నినాదం కాదు, సమాజ నిర్మాణానికి అత్యంత కీలకమైన శక్తి అని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన మరియు ఆత్మవిశ్వాసంతో ముందుకు వస్తే కుటుంబాలు బలపడటమే కాకుండా సమాజం సురక్షితంగా, అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు.మహిళలు తమ హక్కులు, చట్టపరమైన రక్షణలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు. మహిళలపై వేధింపులు, గృహ హింస, సైబర్ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి మహిళ ఆత్మగౌరవంతో, భద్రతతో జీవించే వాతావరణం కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.

మహిళలు, చిన్నారులపై వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. మొదటి తప్పుకే రౌడీషీట్ నమోదు చేసి, పునరావృతమైతే పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్నారుల రక్షణ కోసం స్కూల్స్, కాలేజీలు, మహిళా సంఘాలతో కలిసి నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుష్ప్రభావాలు, డ్రగ్స్ వినియోగం వంటి అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత సెల్‌ఫోన్ వినియోగాన్ని నియంత్రణలో ఉంచి, తమ సమయాన్ని విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యక్తిత్వ వికాసానికి వినియోగించాలని పిలుపునిచ్చారు.అత్యవసర సమయాల్లో మహిళలు మరియు ప్రజలు పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ 'శక్తి' యాప్, డయల్-112, మహిళా సహాయ నెంబర్-181, సైబర్ హెల్ప్‌లైన్-1930, చైల్డ్ లైన్-1098 సేవలపై సమగ్ర అవగాహన కల్పించారు సమాజంలో జరిగే తప్పులను చూసి మౌనంగా ఉండకుండా ప్రతి పౌరుడు ఒక బాధ్యతగల వ్యక్తిగా వ్యవహరించి పోలీసులకు సమాచారం అందిస్తేనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుంది. మహిళల భద్రత, యువత భవిష్యత్తు, సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డీఎస్పీ శ్రీ వై. శ్రీనివాసరావు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీమతి శ్రీలత ,ఎస్బీ డీఎస్పీ శ్రీమతి గీతా కుమారి ,గాజులమండ్యం, రేణిగుంట, ఏర్పేడు సీఐలు మంజునాథ్ రెడ్డి, జయచంద్ర, శ్రీకాంత్ రెడ్డి, ఎండీవో రవిచంద్ర, పీహెచ్‌సీ డాక్టర్ చక్రపాణి, సీడీపీవో కృష్ణవేణి, ఎస్సైలు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 22: 16 సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలికపై ఆమె పిన్ని భర్త అయిన రామ్మూర్తి (51), తిరుపతి జీఎస్టీ డిపార్టుమెంటులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ, బాధితురాలిపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన ఘటనపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు తిరుపతి పోలీసులు తెలిపారు.

నిందితుడు తిరుపతిలో తాను నివసిస్తున్న ఇంటితో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా బాధిత బాలిక ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా లైంగిక దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అదేవిధంగా బాధితురాలితో ఫోన్ మరియు షేర్ చాట్ ద్వారా జరిపిన చాట్స్, కలిసి దిగిన సన్నిహిత ఫోటోలను తన వద్ద ఉంచుకొని, తాను పిలిచినప్పుడు రాకపోతే వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని, ఈ విషయం ఎవరితోనైనా చెబితే ఆమె తల్లిదండ్రులను హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడినట్లు తెలిసింది.ఈ విషయాన్ని తెలుసుకున్న బాధితురాలి తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్రంలోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అక్కడ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసును జ్యూరిస్డిక్షన్ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

సదరు జీరో ఎఫ్ఐఆర్ ఆధారంగా తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయబడింది. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు తిరుపతి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి భక్తవత్సలం కేసును లోతుగా దర్యాప్తు చేసి కీలక ఆధారాలను సేకరించారు.దర్యాప్తులో ప్రధాన నిందితుడు రామ్మూర్తితో పాటు, కేసు నుంచి అతన్ని తప్పించేందుకు సహకరించిన బాధితురాలి పిన్ని మానస, డిప్యూటీ తహసీల్దార్, రైల్వే కోడూరు వారి పాత్ర కూడా ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరినీ ఈ నెల 21 న సాయంత్రం 5.30 గంటలకు పోలీసులు అరెస్ట్ చేసి, అనంతరం గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి:

మైనర్ బాలలపై జరిగే లైంగిక వేధింపులు, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాచిపెట్టకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తిరుపతి పోలీసులు సూచించారు. సోషల్ మీడియా, చాట్ యాప్స్ ద్వారా ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే భయపడకుండా తల్లిదండ్రులు లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

మైనర్ బాలల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, బాధితుల గోప్యతను పరిరక్షిస్తూ నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిరుపతి పోలీసులు స్పష్టం చేశారు.

వెటరన్ జర్నలిస్ట్స్ డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ - ఎస్ వెంకటేశ్వర్లు

పెన్షన్ మంజూరు కై ప్రభుత్వానికి సిపార్స్

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 22
వెటరన్ జర్నలిస్ట్ లకు పెన్షన్ మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సిపార్సు చేస్తామని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలియజేయారు.. శుక్రవారం తిరుపతి కలెక్టర్ చాంబర్ లో ఉమ్మడి చిత్తూరు జిల్లా వెటరన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తీసికువచ్చిన 2025-26 సంవత్సరపు డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెటరన్ జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం జిల్లా అసోసియేషన్ చేస్తున్న కృషిని కొనియాడారు.దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాలలో వెటరన్ జర్నలిస్ట్ లకు ప్రభుత్వాలు పెన్షన్ అందజేస్తున్నట్లు అసోసియేషన్ నేతలు తెలిపారు,,ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు మాత్రమే దక్షిణ భారత్ లో ఈ విషయం లో వెనకబడ్డాయని పేర్కొన్నారు.అర్హులైన సీనియర్స్ జర్నలిస్ట్ లకు పెన్షన్ మంజూరు విషయం ఎంతో సమంజసమని రాష్ట్ర ప్రభుత్వం నకు సానుకూలంగా ప్రతిపాదన పంపగలనని కలెక్టర్ భరోసా ఇచ్చారు ..ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్,, జాతీయ ఉపాధ్యక్షులు డా. టి. జనార్దన్, జిల్లా కార్యదర్శి కె.. చంద్రశేఖర్,సహాయ కార్యదర్శి యం. సుభ్రమణ్యంరెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ ను దుశ్శాలువతో సన్మానించారు..ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ లు,యాసిన్,జి. సుకుమార్, కృష్ణమూర్తి, మునికృష్ణయ్య, సుధాకర్ రెడ్డి,రాజగోపాల్,అల్లాభక్ష్,కోటయ్య,రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు ,

రోడ్డు ప్రమాదం లో ఐదుగురికి గాయాలు

గూడూరు (మనసులో మాట) మే 22: చిల్లకూరు మండల పరిధిలోని వరగలి క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై తెల్లవారుజామున ఐదు న్నర గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలి పిన సమాచారం మేరకు తిక్కవరం గ్రామంనుండి గూడూరు మార్కెట్ కు వెళుతున్న ఆటో రోడ్డు అవతలి వైపుకు వెళ్లే గ్రామంలో ఎదురుగా వస్తున్న లారీ డీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని చిల్లకూరు పోలీసులు గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ద

బాబా దేవాలయమునకు విరాళం.

ధర్మవరం మే 22 (మనసులో మాట) పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సత్య సాయి నగర్ లో వెలిసిన బాబా దేవాలయమునకు పట్టణంలోని బంధనాథం సరోజమ్మ నిత్య అన్నదానం కొరకు 40 వేల రూపాయలు నగదును విరాళంగా ఆలయ కమిటీ వారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు దాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలుపుతూ, వారి పేరిటన అర్చనలు చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులు రాంప్రసాద్, కార్యదర్శి కృష్ణమూర్తి, ఉప కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి శ్రీనివాసరావు తోపాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

జె.వి.వి. ఆధ్వర్యంలో విద్యార్థులకు చేతి గడియారములు, జ్ఞాపికలు పంపిణీ

గూడూరు (మనసులో మాట) మే 22:
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నందు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ అధినేత పొణకా దేవసేనమ్మ గారి దాతృత్వంలో పదవ తరగతి పరీక్షలలో స్కూల్ టాపర్ గా వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు 2000/- రూపాయల విలువగల చేతి గడియారం, మెమోంటో , జిప్ ఫైలు ముఖ్యఅతిథి మాజీ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి పొణకా దేవసేనమ్మ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.
అనంతరం దేవసేనమ్మ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక వారు మా ట్రస్టు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు చేతి గడియారములు , మెమోంటో లు, జిప్ ఫైలు అందించడం చాలా సంతోషంగా ఉందని ఈ విద్యార్థులను చూసి రాబోవు విద్యార్థులు కూడా స్ఫూర్తి పొంది మనము కూడా ఒక వేదిక మీద బహుమతులు అందుకోవాలనే ఆలోచన రావాలని కోరారు. విద్యార్థులందరూ ఇష్టపడి చదివి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని మీరు స్కూల్ టాపర్ గా వచ్చినందుకు మీకు మంచి విద్యను అందించిన ఉపాధ్యాయులకు స్కూలుకు మంచి పేరు తీసుకురావాలనే ఉద్దేశంతోనే మిమ్మల్ని ప్రోత్సహించేందుకు ఈ బహుమతులు అందజేస్తున్నానని తెలిపారు.
జనవిజ్ఞాన వేదిక వారు ఈ కార్యక్రమం చేసినంతకాలం మా త్రాసు ద్వారా నిరంతరాయంగా సహకరిస్తామని తెలియజేశారు. విద్యార్థులు అందరూ కూడా ఇష్టపడి చదవాలని మీరు చదివిన స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో మీ ద్వారా అనేకమందికి సహాయం పొందేలా మీరు ఎదగాలని ఆశిస్తున్నానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, రామమోహన్, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, రజనీకాంత్, ఆనంద్, సుబ్రహ్మణ్యం, ఇబ్రహీం, ప్రభాకర్, సుబ్బారావు, ముని భాస్కర్, పుల్లంరాజు, స్కూలు ప్రధానోపాధ్యాయులు భారతి, కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేదఘోషల నడుమ వైభవంగా గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

మే 23న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

నవదిన బ్రహ్మోత్సవాలకు తిరుపతి దివ్యక్షేత్రం ముస్తాబు

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 22
తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ వేదఘోషలు, మంగళవాయిద్యాలు, వైదిక మంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించిన ఈ పవిత్ర కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, సహస్రనామార్చన సేవలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సేనాధిపతి ఉత్సవం, ముఖ మండపంలో వేంచేపు, సమర్పణ, ఆస్థానం తదితర వైదిక కార్యక్రమాలను వైభవంగా చేపట్టారు. యాగశాలలో ప్రత్యేక పూజల అనంతరం అంకురార్పణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు శ్రీ గోవిందరాజస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. వేసవి నేపథ్యంలో చలువ పందిళ్లు, వైట్ పెయింట్, ఆలయం పరిసరాలలో ఆకట్టుకునేలా రంగోలీలు, విద్యుత్ అలంకరణలు, పెయింటింగ్స్, పుష్పలంకరణలు తదితర ఏర్పాట్లు చేపట్టారు.

మే 23న ధ్వజారోహణం
బ్రహ్మోత్సవాల తొలి రోజు అయిన మే 23న ఉదయం 07.35 గంటల నుండి 08.49 గంటల మధ్య మిథున లగ్నంలో ధ్వజారోహణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతం, ఆలయ శుద్ధి, తోమాల సేవ, అర్చన సేవల అనంతరం ధ్వజస్తంభానికి తిరుమంజనం, పూజలు, ధ్వజారోహణ కార్యక్రమాలు జరుగనున్నాయి.తదుపరి ఉదయం 10 గంటలకు స్నపన తిరుమంజనం, శుద్ధి, సేవాకాలం, శాత్తుమొర, ఆస్థానం నిర్వహిస్తారు. రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు తిరువీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనం ప్రసాదించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు నిర్వహించనున్న వాహనసేవలు భక్తులకు అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించనున్నాయి. ముఖ్యంగా మే 27న గరుడవాహన సేవ, మే 30న రథోత్సవం బ్రహ్మోత్సవాల ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి.

వాహనసేవల వివరాలు:-
24.05.2026 -- ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం
25.05.2026 -- ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం
26.05.2026 -- ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం
27.05.2026 -- ఉదయం మోహినీ అవతారం, రాత్రి గరుడ వాహనం
28.05.2026 -- ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజ వాహనం
29.05.2026 -- ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం
30.05.2026 -- ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం
31.05.2026 -- ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం
బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఏఈవో శ్రీ ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్లు శ్రీ శేషగిరి, శ్రీ చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ ధనుంజయరావు, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎలక్ట్రోరల్ రివిజన్‌పై రాజకీయ పార్టీలతో అవగాహన సమావేశం

శ్రీకాళహస్తి మే 22 (మనసులోమాట) : శ్రీకాళహస్తిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఆఫ్ ఎలక్ట్రోరల్ రోల్స్ ఫేజ్-3 షెడ్యూల్‌కు సంబంధించి ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఆర్డిఓ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమన్నారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, అభ్యంతరాలు మరియు క్లెయిమ్‌ల స్వీకరణ వంటి అంశాలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని, ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఎన్నికల జాబితాలను పరిశీలించి అవసరమైన సూచనలు, అభ్యంతరాలను సమయానికి తెలియజేయాలని కోరారు.

ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించడం, బూత్ స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయడం ద్వారా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రతి అధికారి బాధ్యతగా తీసుకొని విధులు నిర్వర్తించాలని సూచించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, నాలుగు మండలాల తహసీల్దార్లు, ఎన్నికల శాఖ అధికారులు, సీపీఐ, కాంగ్రెస్, జనసేన పార్టీల నాయకులు మరియు ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

శ్రీకాళహస్తి మే 22 (మనసులో మాట) : శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తిలోని ఎన్టీఆర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో నెమళ్లూరు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా, గాలిగోపురం వద్ద వంకాయల చిన్న సిద్దులయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ విద్యార్థినీ, విద్యార్థులకు రాతపుస్తకాలు, పలకలు, పెన్నులు తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలను నిరాడంబరంగా జరుపుకున్నారు. నెమళ్లూరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమ నాయకుడు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ఆనందంగా ఉందన్నారు. చిన్నారులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గాలిగోపురం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పలువురు అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, అభిమానులు పాల్గొన్నారు.

తిరుమలలో అన్నప్రసాద తయారీ కేంద్రాలను తనిఖీ చేసిన టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 22

వేసవి సెలవులతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగిందన్న అదనపు ఈఓ భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు సమయానికి పాలు, మజ్జిగ, అల్పాహారం పంపిణీ అన్నప్రసాదాల పంపిణీ మరింత మెరుగ్గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఉదయం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్విరామంగా సేవలు అందిస్తున్నామని అన్నప్రసాద కేంద్రాలు నిరంతరం పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు రోజుకు లక్ష మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ చేస్తామని పాలు, మజ్జిగ కూడా భారీ స్థాయిలో అందిస్తు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.

ముఠా వర్కర్స్ కూలి రేట్లు పెంచాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.ప్రభాకర్.

గూడూరు (మనసులో మాట)మే 22:

ముఠా వర్కర్స్ కూలి రేట్లు పెంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ముఠా వర్కర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల నెలా ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం కూలి రెట్లు సరిపోవడం లేదన్నారు. ముఖ్యంగా కూరగాయలు , గ్యాస్ , ఇంటి అద్దె, కరెంట్ బిల్లు, విద్యార్థుల స్కూల్ ఫీజులు , ఆసుపత్రి ఖర్చులు గణనీయంగా పెరగడంతో జీవన వ్యయం భారీ గా పెరిగిందని , కానీ కూలి రెట్లు మాత్రం పెరగలేదన్నారు. గత 12 ఏళ్లుగా ముఠా వర్కర్స్ చాలి చాలని కూలీ రేట్లతో జీవనం గడుపుతున్నారని పేర్కొన్నారు. మార్కెట్ అసోసియేషన్ లు వారి శ్రమని దోపిడి చేస్తున్నారు తప్ప , పనికి తగిన కూలీ లు ఇవ్వడం లేదన్నారు. ఇకనైనా వారి శ్రమను గుర్తించి కూలి రేట్లను పెంచాలన్నారు. ముఠా వర్కర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం గూడూరు ముఠా వర్కర్స్ నూతన సమితి నీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొబ్బిలి మునిశేఖర్ , కార్యదర్శిగా బండి పాపయ్య, ఉపాధ్యక్షులు గా మనుబోలు గోపి, సహాయ కార్యదర్శి మల్లి పెంచలయ్య , కోశాధికారి బండి కృష్ణ ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గూడూరు పట్టణ కన్వీనర్ సునీల్ , ముఠా వర్కర్స్ నాయకులు వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద సిమెంట్ బెంచీల బహూకరణ

గూడూరు (మనసులో మాట) మే 22: నెల్లూరు జిల్లా గూడూరు మండల పరిధిలోని చెన్నూరు మొదటి హరిజనవా డలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శుక్రవా రం ఉదయం రమేష్ బేకరీ అధి నేత రమేష్ జయలక్ష్మి వివాహ దినోత్సవ సందర్భంగా ఒక ప్ర శంసనీయమైన సేవా కార్యక్ర మం జరిగింది. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ప్రముఖ వ్యాపారవేత్త, రమేష్ బేకరీ అధినేత రమేష్ ల సంపూర్ణ సహకారంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం రెండు సిమెంట్ బెంచీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ఆలయంలో శ్రీ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం దాతల హస్తాల మీదుగా బెంచీలను ప్రారంభించారు. దేవాలయ కమిటీ సభ్యులు కల్లూరు రవికుమార్, వాకాటి శ్రీనివాసులు, స్థానిక భక్తులు దాతలైన కడివేటి చంద్రశేఖర్, రమేష్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారి సేవా గుణాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ,పెద్ద సంఖ్యలో భక్తులు,ప్రగతి సేవా సంస్థ కుటుం సభ్యులు పాల్గొన్నారు.

బడికి పిలుస్తుంది రా కార్యక్రమం నిర్వహణ

శ్రీకాళహస్తి మే 22 (మనసులో మాట) : శ్రీకాళహస్తి జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ఆధ్వర్యంలో "బడికి పిలుస్తుంది రా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) బాలయ్య హాజరై ప్రచార రథాన్ని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులతో కలిసి పట్టణంలోని ప్రధాన పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ బాలయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించాలని కోరారు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పలు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. చదువు మానేసిన విద్యార్థులను తిరిగి బడులకు చేర్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు.కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 42 మంది విద్యార్థులు 500కు పైగా మార్కుల సాధించిన ఘనత తమ పాఠశాలకే దక్కుతుందన్నారు. మా పాఠశాల నందు 80 శాతం ఉత్తీర్ణత సాధించారని, అదేవిధంగా మా పాఠశాల నందు ఎన్ సి సి, ఒకేషనల్ కోర్స్, స్కౌట్ అండ్ గైడ్స్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయని తెలియజేశారు. కావున ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, శ్రీనివాసులు, రెడ్డప్ప శెట్టి, మధు, మహేష్, సోము, రషీద్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

జలధార జలహారతి పనులు పరిశీలన - ఎంపీడీఓ

బాలాయపల్లి (మనుసులో మాట) :- మండలంలోని యాచవరం గ్రామ పరిధిలో జరుగుచున్న జల ధార జలహారతి పనులను పరిశీలిస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్క్ ఐడి 0209036 004/ఐసి/19185010209466 పనులకు సంబందించి రూ 4.76 లక్షలు వరకు మంజూరు కావడం జరిగిందన్నారు.నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చేపట్టిన జల ధార జల హారతి పనులను వేగవంతం చేయాలనన్నారు. రోజువారి కూలీ రూ. 307 గిట్టుబాటు అయ్యే విధంగా మార్కింగ్ ఇచ్చి పని చేయించాలన్నారు. మండలంలో పనులు జరిగే ప్రదేశాలలో త్రాగునీరు, నీడ ప్రధమ చికిత్స పెట్టి శ్రామికులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా శ్రామికులు ఉదయం తొందరగా వచ్చి తొందరగా పనులు ముగించుకొని వెళ్లాలని కూలీలకు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యా దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ నిరసన

శ్రీకాళహస్తి మే 22 (మనసులో మాట) :
శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆల్ ఇండియన్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కార్పొరేట్ విద్యా దోపిడీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందస్తు అడ్మిషన్ల పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లను నిలిపివేయాలని, రీఛార్జ్ పద్ధతిలో ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు మాట్లాడుతూ ప్రస్తుతం కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేశాయని ఆరోపించారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారా లేదా అన్న విషయం తెలియకముందే ముందస్తు అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించారు.

10 శాతం నుంచి 25 శాతం వరకు ఫీజులను ముందుగానే కట్టించుకోవడం మాత్రమే కాకుండా, విద్యార్థులు తదుపరి తరగతికి ప్రమోట్ కాకముందే యూనిఫాములు, పుస్తకాలు బలవంతంగా కొనిపించడం దారుణమన్నారు. తాజాగా కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రవేశపెట్టిన "రీఛార్జ్ పద్ధతి" మరింత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. విద్యార్థుల పేరుతో అకౌంట్లలో ముందుగానే డబ్బులు జమ చేయాలని ఒత్తిడి తెచ్చి, విద్యను రీఛార్జ్ వ్యవస్థలా మార్చేస్తున్నారని మండిపడ్డారు.విద్య హక్కు కాని వ్యాపారం కాదని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలను దోచుకుంటున్న విద్యా మాఫియాపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు శివ, పట్టణ కార్యదర్శి చైతు, చరణ్, సంతోష్, బోస్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసి ఈవి చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులు వేగవంతం

- సమీక్షా సమావేశంలో ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట)మే 22 ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, కడప, అనంతపురం, కర్నూలు, తిరుపతి జిల్లాల్లోఏర్పాటు చేస్తున్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఈవి చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ డ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి కోరారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి శుక్రవారం ఆయా జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఆర్టీసి అధికారులు, కాంట్రాక్టర్లతో సిఎండి శివశంకర్ లోతేటి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపిఎస్పి డీసీఎల్ పరిధిలో నెల్లూరు, కడప, అనంతపుం, కర్నూలు, మంగళం వద్ద ఆర్టీసి బస్సుల కోసం ఎపిఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఈవి చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ పనుల్ని చేపడుతున్న కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని, ఎపిఎస్పిడిసిఎల్, ఎపిఎస్ఆర్టీసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఈ యేడాది జూన్ 20వతేదీ లోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. పనులను చేపట్టే సందర్భాల్లో ఏవైనా అడ్డంకులు ఏర్పడినట్లయితే సంబంధిత సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ను సంప్రదించి, సమస్యల్ని పరిష్కరించుకుని, పనులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) డ ఐటి) పి. ఆయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ డ హెచ్ఆర్ డి) కె. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్ కె. సంపత్ కుమార్, జనరల్ మేనేజర్ జగదీష్, సూపరింటెండింగ్ ఇంజనీర్లు రాఘవేంద్రం, శేషాద్రి శేఖర్, ప్రదీప్ కుమార్, చంద్రశేఖర్, ఆర్టీసి రీజనల్ మేనేజర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

వై వి యులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వై వి యు టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు భరత్ సింహా వినతి

కడప, మనసులో మాట,మే,22,
కడప యోగి వేమన విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కడపలో జరిగిన కార్యక్రమంలో వై వి యు టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు భరత్ నరసింహ వినతి పత్రం ద్వారా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలో 1523 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం హర్షనీయమని కొనియాడారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఆడిటోరియం. పరీక్షల విభాగం. అదనపు తరగతి గదుల భవనాలకు నిధులు కేటాయించాలని సూచించారు. వై వియు లో ఆగిపోయిన ఎంసీఏ. ఎంబీఏ. ఇతర భవనాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి మార్గం చూపాలని తెలియజే చేశారు. పలు సమస్యలపై మంత్రి లోకేష్ కు వినతి పత్రం ద్వారా తెలియజేశారు .

మనసులోమాట KANCHARLA

నేటి నుంచి అరసం రాష్ట్ర మహాసభలు

ఏపీతో సహా వివిధ రాష్ట్రాల నుండి 300 మంది ప్రతినిధులు హాజరు

మహాసభలకు సర్వం సిద్ధం

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 22

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) 20వ రాష్ట్ర మహాసభలు తిరుపతి నగరంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. రాష్ట్ర మహాసభలతో పాటు 83వ వార్షికోత్సవాన్ని కలిపి నిర్వహిస్తున్నారు. నగరంలో సిపిఐ కార్యాలయంలోని గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్ అరసం రాష్ట్ర మహాసభలకు వేదిక అయింది. 40 సంవత్సరాల అనంతరం అరసం మహాసభలు మరోసారి తిరుపతిలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సదస్సులు, పుస్తకావిష్కరణలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి 300 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరు అవుతున్నారు. తొలిరోజు శనివారం ఉదయం జరిగే ప్రారంభ కార్యక్రమం వేదికకు శంకరంబాడి సుందరాచారి పేరు ఖరారు చేశారు. ఉదయం 9 గంటలకు కార్యక్రమానికి హాజరయ్యే ప్రతినిధుల నమోదు మొదలవుతుంది. అనంతరం 10:30 గంటల నుంచి 1:00 వరకు ప్రారంభ సమావేశాన్ని నిర్వహిస్తారు. ప్రారంభ సమావేశానికి ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ సాకం నాగరాజు, జాతీయ సమన్వయకర్త ఆచార్య కె కాత్యాయని విద్మహే, భారతీయ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ, విశాలాంధ్ర జనరల్ మేనేజర్ రెడ్డి తోపాటు ప్రముఖ రచయితలు వేల్పుల నారాయణ, డాక్టర్ వల్లేరు వీరాస్వామి, వల్లూరి శివప్రసాద్ ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల ప్రత్యేక సంచిక విశాలాక్షి మాసపత్రికను సంపాదకులు ఈతకోట సుబ్బారావు, సాకం నాగరాజు ఆవిష్కరిస్తారు. ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు

రెండు రోజులు పాటు తిరుపతిలో జరిగే అరసం మహాసభల ఏర్పాట్లను ఆ సంఘం నాయకులు శుక్రవారం ఉదయం పర్యవేక్షించారు.. ఈ కార్యక్రమంలో అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ అరసం రాష్ట్ర , జిల్లా జిల్లా

నాయకులు సాకం నాగరాజు, గంటా మోహన్ డాక్టర్ నెమిలేటి కిట్టన్న, నాదెండ్ల శ్రీమన్నారాయణ ఏడుకొండలు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య విశాలాంధ్ర బ్యూరో ఇన్చార్జి డాక్టర్ ఎండి ప్రసాద్, సత్యాల బాదుల్లా తదితరులు పాల్గొన్నారు. ప్రారంభ సమావేశం తర్వాత మధ్యాహ్నం నుంచి వివిధ అంశాలపై సదస్సులు జరుగుతాయి. విద్వాన్ విశ్వం వేదికపై మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు మొదటి సదస్సు, వల్లంపాటి వెంకటసుబ్బయ్య వేదికపై నాలుగున్నర నుంచి ఐదున్నర గంటల వరకు రెండవ సదస్సు, గజ్జల మల్లారెడ్డి వేదికపై సాయంత్రం ఐదున్నర గంటలకు నేను- నా పుస్తకం, ఆమె నా సూర్యోదయం, సౌందర్య కోన కవిత సంపుటాలు, నాగలి-నానీలు, రణం నుండి శాంతి వైపు, నారీ బేరి పుస్తకాలలో ఆవిష్కరిస్తారు. తొలిరోజు అయిన శనివారం ప్రముఖ రచయితలు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, నల్లి ధర్మారావు, పేరూరు బాలసుబ్రమణ్యం, ఆచార్య ఈశ్వర్ రెడ్డి, ఆచార్య మధురాంతకం నరేంద్ర, యువశ్రీ మురళి, ఆచార్య కొలకలూరి మధు జ్యోతి, వి ప్రతిమ, పీసీ వెంకటేశ్వర్లు, ఎం ఆర్ అరుణకుమారి, పల్లిపట్టు నాగరాజు, డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ తదితరులు ప్రసంగిస్తారు.

దేవుడి భూములుఅమ్మకం తో సంపద సృష్టించడమా..?

రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న "సంపద సృష్టికర్త" చంద్రబాబు

వైసీపీ రాష్ట్ర ఎస్ఈసీ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఎద్దేవా

కమలాపురం, మనసులో మాట,మే .22,

రాష్ట్రంలో సంపద సృష్టించడం అంటే దేవుడి భూములను అమ్మకానికి పెట్టడమేనా అని వైసీపీ రాష్ట్ర ఎస్ఈసీ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరును తీవ్రంగా ఎద్దేవా చేశారు. శుక్రవారం సాయంత్రం కమలాపురంలో తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలోని కమలాపురం నియోజకవర్గ పరిధిలో ఉన్న పుష్పగిరి మఠానికి చెందిన భూముల విక్రయానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేయడం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు.

తాను రాష్ట్రాన్ని అప్పులపాలు చేయనని, సంపద సృష్టించి ఆర్థికాభివృద్ధి సాధిస్తానని ప్రజలకు హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత దేవుడి భూములను అమ్మడం ద్వారా సంపద సృష్టించాలనుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు.

చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ భూములను అమ్మి, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర ఖజానాకు జమ చేస్తే కొంతమేరకు సంపద సృష్టించిన వారవుతారని వ్యాఖ్యానించారు. తమ సొంత ఆస్తులను పక్కనపెట్టి దేవుడి ఆస్తులను అమ్మి గొప్పలు చెప్పుకోవడం 16 సంవత్సరాల ముఖ్యమంత్రి అనుభవం ఉన్న చంద్రబాబుకే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. తాను గొప్ప ఆర్థిక మేధావినని, తన విజన్ రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన

కూటమి ప్రభుత్వం చివరకు దేవుడి భూములను కూడా విక్రయించే స్థాయికి దిగజారడం దురదృష్టకరమన్నారు. అధికారం ఉందని అహంకారంగా ప్రవర్తిస్తూ దేవుడికి ద్రోహం చేస్తే కూటమి పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

పుష్పగిరి మఠానికి చెందిన భూములను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, వాటి అమ్మకానికి ఉత్తర్వులు ఇవ్వడం కూటమి ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి దేవుడి భూముల అమ్మకానికి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేసి దేవాలయ ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఈనెల 24న రాయలసీమ రీజనల్ ఎడ్యుకేషన్ ఫెయిర్

కడప టౌన్. మే. 22.ఆంధ్రప్రభ మేనేజింగ్ డైరెక్టర్ ఏ. రామిరెడ్డి ఈనెల 24న రాయలసీమ రీజినల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2026 ను స్థానిక విష్ణుప్రియ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ట్లు కడప ఆర్ఆర్ కెరీర్ సొల్యూషన్స్ ఎండి ఏ. రామిరెడ్డి వెల్లడించారు. కడప ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24న ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ ఫెయిర్ నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్, డిప్లమా, డిగ్రీ పూర్తి చేసుకున్న తర్వాత విద్యార్థుల కు ఎటువంటి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని తెలుసుకోవచ్చన్నారు. ఈ ఫెయిర్ లో దేశంలోని 100కు పైగా యూనివర్సిటీలు పాల్గొంటున్నాయన్నారు. ఏ కోర్సులు తీసుకోవాలి, ఏ కోర్సులు తీసుకుంటే ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి, ఆ కోర్సులకు లభించే స్కాలర్షిప్పుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఎటువంటి ప్రవేశ రుసుము చెల్లించకుండా ఉచితంగా ఎడ్యుకేషన్ ఫెయిర్ లో పాల్గొనవచ్చని తెలిపారు.

ద్రౌపది ధర్మరాజుల గెరిగి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



పలమనేరు మే 22 (మనసులో మాట) : నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి మండలం అప్పినపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీ ద్రౌపది దేవీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయ గెరిగ మహోత్సవం మరియు కల్యాణోత్సవ కార్యక్రమంలో పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి.ఆర్. రాజన్ సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని సన్మానించి ఘనంగా స్వాగతం తెలియజేశారు. అనంతరం ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో వారు పాల్గొని స్వామివార్లను వేడుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో పలమనేరు ఏఎంసీ చైర్మన్ రాజన్న, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, పెద్ద పంజాణి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి చలపతి, నాయకులు మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, జయరాం రెడ్డి, శ్రీరాములు, రోజా రెడ్డి, భాను ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ధర్మవరం మే 22 (మనసులో మాట) పట్టణం లోని ఎన్డీయే కార్యాలయ ంలో సీఎం రిలీఫ్ ఫండ్కు సంబంధిం చిన చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశానుసారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి, బత్తలపల్లి జెడ్పీటీసీ శ్రీమతి కోటి సుధ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు ఆకులేటి వీరనారప్ప, మండలాధ్యక్షుడు భాస్కర్, కప్పల సుదర్శన్, కపాడం చందు, ముసుగు రామచంద్ర, వడ్డే తిరుపతయ్య తదితరులు హాజరయ్యారు.

వైద్యశాఖలో పాత వాహనాల వేలానికి నిర్ణయం

కడప మే 22 (మనసులో మాట): జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. నాగరాజు అధ్యక్షతన రాష్ట్ర ఆరోగ్య రవాణా కార్యాలయానికి చెందిన పాత వాహనాలపై జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వినియోగానికి అనర్హంగా మారిన 7 పాత వాహనాలను ఈ నెల 30న వేలం వేయాలని కమిటీ నిర్ణయించింది.గుర్తింపు పొందిన వేలంపాట దారులు కనీస రుసుము చెల్లించి ఖికొనుగోలు వెబ్‌సైట్](https ://konugolu.ap.gov.in?utm_sourceRchatgpt.com) ద్వారా వేలంలో పాల్గొనవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్యశాఖ పరిపాలనాధికారి విజయభాస్కర్, మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ ఖాన్, సహాయ రవాణా అధికారి జి.వి. రఘునాథ వర్మ, ఆర్టీసీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ధీలేశ్వరరావు, సర్వీస్ ఇంజనీర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

రొయ్యల రైతులను ముంచేస్తున్న దళారుల దౌర్జన్యం

కొనుగోళ్లకు చేతులెత్తేసిన ప్రాసెసింగ్ ప్లాంట్లు.. కేజీకి రూ.40 కోతతో రైతులకు భారీ దెబ్బ

మనసులో మాట మే 22

తోటపల్లి గూడూరు, మండలంలోని ఆక్వా రైతుల పరిస్థితి రోజు రోజుకీ దయనీయంగా మారుతోంది. ఒకవైపు మేతలు, మందులు, విద్యుత్ ఛార్జీలు ఆకాశాన్నంటుతుండగా... మరోవైపు దళారులు, ప్రాసెసింగ్ ప్లాంట్లు కలిసి రైతులను నిండా ముంచేస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెరువుల్లో రొయ్యలు పూర్తిగా సిద్ధంగా ఉన్నా కొనుగోలు చేయకుండా రైతులను మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తమవుతోంది.

ఇటీవల వరకూ 100 కౌంట్ రొయ్యలకు కేజీకి రూ.270 వరకు ధర పలికితే, ఇప్పుడు ఒక్కసారిగా రూ.230కు పడగొట్టారని రైతులు మండిపడుతున్నారు. కేవలం పది రోజుల వ్యవధిలోనే కేజీపై రూ.40 కోత విధించడం వెనుక భారీ సిండికేట్ పనిచేస్తోందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. "మూడు టన్నుల కంటే తక్కువైతే కొనము", "ఇప్పుడు దల్లా పట్టము" అంటూ దళారులు, ప్లాంట్ యాజమాన్యాలు రైతులను తిప్పికొడుతున్నాయని చెబుతున్నారు.

తోటపల్లి గూడూరులోనే రెండు పెద్ద ప్రాసెసింగ్ ప్లాంట్లు ఉన్నప్పటికీ రైతులకు మాత్రం ఎలాంటి భరోసా లేకుండా పోయిందని వాపోతున్నారు. రొయ్యలను మరికొన్ని రోజులు చెరువుల్లో ఉంచితే మేత ఖర్చులు పెరగడమే కాకుండా వైరస్‌లు, వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని రైతులు భయపడుతున్నారు. అప్పులు చేసి సాగు చేసిన తమను ఇప్పుడు దళారులు, ప్రాసెసింగ్ యాజమాన్యాలు కలిసి బలవంతంగా నష్టాల్లోకి నెట్టేస్తున్నాయని ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఆక్వా రైతులను ఆదుకోవాలని, గిట్టుబాటు ధర హామీ ఇవ్వాలని, కొనుగోళ్లలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే మండలంలో ఆక్వా రంగం పూర్తిగా కుప్పకూలే ప్రమాదం ఉందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు సమస్య పరిష్కార వేదికగా పనిచేయడమే ప్రజా దర్బార్ కార్యక్రమం

నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించిన రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఉ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి.

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్న శ్రీ ముక్కా రూపానంద రెడ్డి.

త్వరత గతిన తమ సమస్యలకు పరిష్కారం చూపిన శ్రీ ముక్కా రూపానంద రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన అర్జీదారులు.

తిరుపతి జిల్లా బ్యూరో మే 22(మనసులో మాట): తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని స్థానిక రాఘవ రాజుపురం పంచాయతీలో ఉన్న రైల్వే కోడూరు టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు మండలాల్లోని తమ సమస్యలను విన్నవించుకోవడం కోసం పార్టీ కార్యాలయం చేరుకొని ముక్కా రూపానంద రెడ్డి కి విన్నతి పత్ర రూపంలో అందజేయడం జరిగింది. ఇందులో ముఖ్యంగా రెవెన్యూ మరియు విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యలు ఉత్పన్నం కాగా వాటిని చరవాణి ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితుల సమస్యలను సాధ్యమైన మేర వారి సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులకు ముక్కా రూపానంద రెడ్డి చెప్పడం జరిగింది. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజాసంక్షేమం అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ప్రజా నాయకుడి యొక్క దృక్పథాన్ని చూసి అర్జీదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నో నెలలుగా ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ శుక్రవారం కూడా నిర్వహించడం జరిగిందని ఇక్కడ ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడం కోసం రావడం జరుగుతుందని వారి యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికార యంత్రాంగంతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చేయాలని తెలపడం జరుగుతుందని తెలియజేస్తూ, ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ మరియు జలవనరుల శాఖకు సంబంధించి ఫిర్యాదులు రావడంతో వాటన్నిటిని కూడా కులంకషంగా చర్చించి న్యాయపరమైనటువంటి చర్యలు చేపట్టాలని రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎటువంటి సమస్య ఉన్నా కూడా ఏ శాఖలో సమస్య ఉత్పన్నమవుతుందో ఆ సమస్యకు సంబంధించి అధికారి కచ్చితంగా ప్రజలకు అండగా నిలబడి సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూళ్లు తెరిచే లోపైనా స్పందిస్తారా?..

- వర్షం నీటిలో చిన్న పిల్లల ప్రయాణం సురక్షితమేనా..?

- పాలకులు మారినా మారని రాతలు..

- చిన్నపాటి వర్షానికే జలమయమైన బుడగజంగం కాలనీ, కృపా కాలనీ వీధులు..!

- ఆవేదన వ్యక్తం చేసిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్..

కడప నగరంలోని 48వ డివిజన్ పరిధిలో గల బుడగజంగం కాలనీ, కృపా కాలనీ వాసుల సమస్యలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయని న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తెల్లవారుజామున కురిసిన స్వల్ప వర్షానికే ఈ ప్రాంతాల్లోని రహదారి జలమయమయింది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడమే ఈ దుస్థితికి ప్రధాన కారణమని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాయకష్టం చేసుకుని జీవించే పేద ప్రజలు నివసించే ఈ కాలనీలపై అధికారులు దశాబ్దాలుగా వివక్ష చూపుతున్నారని ఇక్కడి ప్రజలు, పి.మహేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వీధుల్లో అసలు సిమెంట్ రోడ్ల ఊసే లేదు. మరికొన్ని చోట్ల రోడ్లు ఉన్నా, డ్రైనేజీ కాలువలు నిర్మించకపోవడంతో వర్షపు నీరంతా రోడ్లపైనే నిలిచిపోయి చిన్నపాటి చెరువులను తలపిస్తోంది. కాలనీల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాల్లో సైతం మురికినీరు చేరి పెద్ద పెద్ద గుంతలుగా తయారయ్యాయి. దీని ఫలితంగా దోమలు విపరీతంగా ప్రబలి, స్థానికులు, ముఖ్యంగా చిన్న పిల్లలు డెంగ్యూ, మలేరియా వంటి తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారు. ప్రస్తుతం ఎండల కాలం ముగిసి, వర్షాకాలం ప్రారంభం కానుంది. జూన్ నెలలో పాఠశాలలు కూడా పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో బురదమయమైన, నీరు నిలిచిన రోడ్లపై చిన్న పిల్లలు నడవడం అత్యంత ప్రమాదకరంగా మారింది. వాహనదారులు, బాటసారులు వర్షపు నీటిలో ప్రయాణించాల్సి వస్తోంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన తాత్కాలికంగానైనా నీటిని తోడేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, త్వరితకతన శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులు కాలనీని స్వర్గధామం చేస్తామని హామీలు ఇస్తారని, కానీ గెలిచాక ముఖం చాటేస్తున్నారని ఇక్కడి ప్రజలు వాపోతున్నారని "పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా మా కాలనీల రాతలు మారడం లేదని పాస్టర్ పి.మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన వాగ్దానాలన్నీ బూటకపు మాటలుగానే మిగిలిపోయాయి" అని స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి చివర కాలనీ అయినా 48 డివిజన్ బుడగజంగం కాలనీ, కృపా కాలనీల్లో శాశ్వత ప్రాతిపదికన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కాలనీ వాసులు సిద్ధపడుతున్నారని కోరారు.

మే నెల వేతనాలను నిలిపివేయాలన్నా ఉత్తర్వులు ఉద్యోగుల పట్ల అమానుష వైఖరికి నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి. జిల్లా కార్యదర్శి రామాంజనేయులు యాదవ్.

ధర్మవరం మే 22ంమనసులో మాట) అనంతపురం స్వర్ణ గ్రామ అండ్ స్వర్ణ అవార్డు అధికారుల ద్వారా జిల్లాలోని డిజిటల్ అసిస్టెంట్లు వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీల మే నెల వేతనాలను నిలిపివేయాలని జారీ చేసిన ఉత్తర్వులు ఉద్యోగుల పట్ల అమానుష వైఖరికి నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, జిల్లా కోశాధికారి వెంకటనారాయణ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఉద్యోగుల చెమటను అవమానించే జీతాల నిలిపివేత ఉత్తర్వులు వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా సేవల కోసం రాత్రింబగళ్లు శ్రమిస్తున్న సచివాలయ సిబ్బందిని ఎల్ఎంఎస్ కోర్సులు ఆధార్ కిట్ల వినియోగం వంటి సాకులు చెబుతూ జీతాలతో బెదిరించడం అత్యంత దురదృష్టకరమని వారు తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం అప్పగించే ప్రతి బాధ్యతను నిబద్ధతో నిర్వర్తిస్తూ మరోవైపు ప్రజలకు ప్రభుత్వ సేవలను ఇంటింటికి చేర్చుకున్న ఉద్యోగుల పట్ల ఇలాంటి కుశ చర్యలు అన్యాయమని వారు తీవ్రంగా ఖండించారు. సచివాలయ ఉద్యోగులపై తమ జాబు చార్జ్లే పరిమితం కాకుండా జనాభా గణన, బిఎల్ఓ ల విధులు, సర్వే, కౌసల్యం సంక్షేమ పథకాలు అమలు వంటి అనేక కీలక ప్రభుత్వ కార్యక్రమాలను భుజాన వేస్తున్నారని, అయినా కూడా సచివాలయ ఉద్యోగులు అదనపు పని భారాన్ని చేస్తూ వారిని గుర్తించకుండా, వేతనాలు నిలిపివేస్తామని బెదిరించడం ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా పరిపాలన వైఫల్యానికి సంకేతము అని తెలిపారు. జీతం అనేది సచివాలయ ఉద్యోగుల హక్కు అని, అధికారుల కరుణ కాదు అని, రాజ్యాంగబద్ధంగా రావలసిన వేతనాలను నిలిపివేయడం ద్వారా ఉద్యోగుల కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా వేధించడం ఖండనీయమని తెలిపారు. వేదనాలు నిలిపివేతకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనియెడల ఉద్యోగ సంఘాలు ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతాయని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కాలువలు, డ్రైనేజీల సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకొస్తాం - మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం మే 22 (మనసులో మాట) పట్టణములో కాలువలు డ్రైనేజీల సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకొస్తామని ధర్మవరం ఎమ్మెల్యే ఆరోగ్య శాఖ మంత్రి శతకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని వారు ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి పరిస్థితిని సమీక్షించారు. గురువారం రాత్రి కురిసిన వర్షంతో పలు ప్రాంతాల్లో రహదారులపై బురద పేరుకుపోవడం, డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండటం, కాలువలు ఆక్రమణలకు గురవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సమాచారం అందుకున్న వెంటనే మంత్రి స్పందించారు. ఈ సందర్భంగా ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఎస్.ఎల్.వి. మార్కెట్, కే.పి.టి స్ట్రీట్, శ్రీదేవి హాల్ రోడ్, శ్రీదేవి హాల్ సమీపంలోని మాంగళ్య షాప్ కాంప్లెక్స్ వద్ద ఉన్న ప్రధాన ఇరిగేషన్ కాలువ, తోగట వీధి, అంజుమన్ సర్కిల్, జట్కా స్టాండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని నేరుగా పరిశీలించారు. ప్రత్యేకంగా శ్రీదేవి హాల్ సమీపంలోని ప్రధాన ఇరిగేషన్ కాలువపై మంత్రి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు సుమారు 15 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ కాలువ ప్రస్తుతం ఆక్రమణల కారణంగా కేవలం ఒకటిన్నర అడుగు మేరకు కుదించబడిందని గుర్తించిన మంత్రి, దీనిపై తక్షణ సర్వే నిర్వహించి స్పష్టమైన మార్కింగ్ వేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు

ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన చోట్ల డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ క్లీనింగ్ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీలు ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. పర్యటన అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ అంజుమన్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లోని వీధి వ్యాపారులతో ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సౌకర్యాల విషయంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు

అలిపిరి పరిసరాల్లో పుట్ పాత్ లపై దుకాణాలు తొలగించండి.

డిప్యూటీ కమిషనర్ అమరయ్య.

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 22

అలిపిరి పరిసరాల్లో భక్తులకు, వాహన చోదకులకు ఇబ్బందికరంగా పుట్ పాత్ లపై ఉన్న దుకాణాలను తొలగించాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య అధికారులు, వ్యాపారస్థులకు సూచించారు. భక్తులు, వాహన చోదకుల పిర్యాదు మేరకు ఏ ఎస్పీ రవి మనోహరాచారి, పోలీస్, నగరపాలక సంస్థ అధికారులతో కలసి అలిపిరి పరిసర ప్రాంతాల్లో పుట్ పాత్ పై ఉన్న వ్యాపారస్థులతో మాట్లాడారు. పుట్ పాత్ పై వ్యాపారాలు చేయడం వలన ప్రజలతో పాటు భక్తులకు తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. అలాగే టిఫిన్ షాప్, దుకాణాల వ్యర్థాలు జూ పార్కు రోడ్డు పక్కనే వేయడంతో వన్యమృగాలు వస్తున్నాయని తెలిపారు. కావున ఇక్కడ ఇబ్బందికరంగా ఉన్న దుకాణాలను ఇక్కడ నుండి తొలగించాలని, లేకుంటే

మేమే తొలగించడం జరిగితుందని హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ వెంట డి ఎస్పీ లు కొండయ్య నాయుడు, భక్తవత్సలం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, సి ఐ లు రామ కృష్ణ, రామ్ కిషోర్, ఏసీపీ పార్వతి ప్రియ, పోలీస్, హెల్త్, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది ఉన్నారు.

మే 27,28వ తేదీలలో క్లస్టర్ వారిగా మహానాడు కార్యక్రమాలు

పీలేరు మనసులోమాట మే 22 : ప్రతి సంవత్సరం మే నెల 27,28 వ తేదీన జరిగే మహానాడును ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ల వారిగా చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం ప్రకారం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. కావున శుక్రవారం రోజు గుర్రంకొండ మండలంలోని క్లస్టర్ 1 (గుర్రంకొండ) పరిధిలో కల ముఖ్య నాయకులు అందరూ సమావేశం మై స్థానిక మధు కళ్యాణమండపం నందు ఈ నెల 27,28 వ తేదీలలో మహానాడు కార్యక్రమం జరుగుతుందని ఈ మహానాడు కార్యక్రమం ను విజయవంతం చేయమని కోరడం జరిగింది. అలాగే ప్రియతమ పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి 27 వ తేదీన జరిగే మహానాడు నందు మండలంలోని గుర్రంకొండ మరియు తరిగొండ ప్రాంతాలలో పాల్గొంటారని ఈ సమావేశం నిర్వహించిన గుర్రంకొండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాయని జగదీష్ కుమార్ తెలిపారు. ఈ సమావేశం లో గుర్రంకొండ క్లస్టర్ 1లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవవైవిద్యాన్ని కాపాడాలి అర్థంచేసుకోవాలి

పలమనేరు మే 22(మనసులో మాట):ప్రపంచ జీవవైవిద్య దినోత్సవంను పురస్కరించుకొని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర మొక్కలు నాటారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ జీవవైవిద్యం అంటే ఏమిటో అర్థం చేసుకొని వాటి ప్రాముఖ్యతను తెలుసుకొని కాపాడాలని కోరారు. ఈ భూమిపైన మనతోపాటు ప్రతి జీవికి బ్రతికే ఆవాసాన్ని కల్పించి వాటిని రక్షించడమే జీవవైవిద్యమును కాపాడడం. ఈ భూమి మీద మనకు ఉన్న హక్కే ప్రతి జీవికి ఉంటుంది. కాబట్టి మొక్కైనా, జంతువు అయినా వాటిని నరికే హక్కు గాని ,చంపే హక్కు గాని మనకు లేదని, మనతోపాటు వాటిని కూడా బ్రతికించాలని కోరారు. జీవవైవిద్యం ఎంత ఎక్కువ ఉంటే మానవాళి యొక్క సమగ్ర అభివృద్ధి అంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు.బ్రతుకు బ్రతికించు బ్రతకనివ్వు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఉండాలని కోరారు.

తప్పిపోయిన గృహిణి

ధర్మవరం మే 22ంమనసులో మాట)

పట్టణంలోని తొగట వీధికి చెందిన వై ఆదినారాయణ భార్య చౌడమ్మ శుక్రవారం ఉదయం ఐదున్నర గంటల నుంచి కనపడటం లేదని వన్టౌన్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కుటుంబ బంధువులు తెలిసిన చోట కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతకడం జరిగిందని కానీ ఫలితం లేదని తెలిపారు. కావున పై ఫోటోలోని మహిళ కనబడినచో సెల్ నెంబర్ 9866935045కు సంప్రదించాలని తెలిపారు.

పలమనేరు అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనున్న మోడల్ మార్కెట్

ఎమ్మెల్యే సమక్షంలో మార్కెట్ నిర్మాణానికి భూహద్దులను నిర్ణయించిన అధికారులు

త్వరలో పనులు ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

పలమనేరు మే 22(మనసులో మాట) :పలమనేరు అభివృద్ధిలో ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ ఓ మైలురాయిగా నిలవనుందని స్థానిక శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని కేటీల్ ఫామ్ వద్ద 33 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ నిర్మాణానికి సంబంధించి శుక్రవారం కీలక ముందడుగు పడింది. స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో వెటర్నరీ యూనివర్సిటీ అధికారులు మార్కెటింగ్ శాఖ అధికారులు, రెవిన్యూ శాఖ సిబ్బంది కలిసి మార్కెట్ స్థలానికి హద్దులు నిర్ణయించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రైతులు వ్యాపారులు, వినియోగదారులకు అన్ని సౌకర్యాలు ఒకేచోట అందుబాటులోకి తీసుకురావడమే ఈ ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆధునిక వసతులతో నిర్మించబడనున్న ఈ మార్కెట్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు విక్రయాలు మరింత సులభతరం కావడంతో పాటు రైతులకు మంచి ధరలు లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.మార్కెట్ నిర్మాణానికి అవసరమైన భూహద్దుల నిర్ణయ ప్రక్రియ పూర్తి కావడంతో త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని వెంటనే పనులు జరిగేలా చూడాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రజలకు అవసరమైన అన్ని వాణిజ్య నిల్వ, మార్కెటింగ్ సౌకర్యాలను సమగ్రంగా కల్పించే ఈ ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ ఈ ప్రాంత అభివృద్ధిలో కీలకం కానుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ శ్రీలత, డీన్ ఆఫ్ డైరీ సైన్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డి.ఈ.ఈ ఉమాశంకర్, పలమనేరు ప్రాజెక్టు అధికారులు డాక్టర్ భారతి, డాక్టర్ అరుణ, గంగవరం తహసిల్దార్ రేఖా,సర్వే అధికారి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ దిలీప్ కుమార్,ఏఎంసీ సెక్రటరీవి.సంజీవ్ కుమార్, డైరెక్టర్ నదీమ్,పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్ తో ఎమ్మెల్యే విజయశ్రీ సమావేశం

సూళ్లూరుపేట, మనసులో మాట, మే 22 , సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ను కలిసి చర్చించారు. అటకానితిప్ప నుంచి పెర్నాడు రోడ్డు వరకు ణ+ూూ సర్వే నిర్వహణకు నిధుల మంజూరు, సూళ్లూరుపేట అన్నా క్యాంటీన్ స్థల మార్పు, టౌన్లో రైల్వే అండర్ బ్రిడ్జ్ పనుల పురోగతి, మామిడి కాలువపై కాజ్వే నిర్మాణం వంటి అంశాలను ఆమె ప్రస్తావించారు. అదనంగా నియోజకవర్గంలోని ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన నిధులపై కూడా చర్చించారు. ఈ ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెల్లడించింది.

ఆగస్టు2026 నాటికి ధర్మవరం ఏపీటిడికో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తాం - మంత్రిసత్య కుమార్ యాదవ్

ధర్మవరం మే 22 (మనసులో మాట) పట్టణంలో ఆగస్టు 26 నాటికి ఏపీ టిట్కో ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని ధర్మవరం ఎమ్మెల్యే ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం ఏపీటిడికో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ధర్మవరం నియోజకవర్గ పరిధిలో చేపట్టిన ఏపీటిడికో గృహ నిర్మాణాలు, బాహ్య మౌలిక వసతుల పనుల పురోగతిపై మంత్రి, అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని రేగాటిపల్లి ప్రాంతంలో ఏపీటిడికో ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న 1440 గృహాలను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న ఈ గృహాల నిర్మాణ పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే అన్ని గృహాల నిర్మాణాలు గ్రౌండింగ్ పూర్తై, మూడో అంతస్తు స్థాయికి పనులు చేరుకున్నాయని అధికారులు మంత్రి కువివరించారు.

ఎన్ జే ఆర్ సంస్థ ద్వారా చేపట్టిన పనుల్లో సుమారు 74 శాతం పురోగతి నమోదు కాగా, ఎస్పీసీఎల్ సంస్థ ద్వారా చేపట్టిన పనుల్లో 60 శాతం పైగా పురోగతి నమోదైనట్లు తెలిపారు.పంప్ రూమ్ తదితర పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఈ పనులు 70 శాతం వరకు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. ఆగస్టు 2026 నాటికి అన్ని 1440 ఇళ్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి లబ్ధిదారులకు అందించే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పనులతో పాటు మౌలిక సదుపాయాల ఏర్పాటులో కూడా నాణ్యతకు ఎలాంటి రాజీ పడవద్దని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఏపీటిడికో అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు , పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోగులకు మరింత వైద్యాన్ని అందిస్తున్నాం

ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ త్రిపేంద్ర నాయక్

ధర్మవరం మే 22 (మనసులో మాట) పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు మరింత వైద్యాన్ని టెక్నాలజీతో కూడిన పరికరాలతో అందిస్తున్నామని ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ త్రిపేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం ధర్మవరం ఆసుపత్రిలో రోగులకు లాప్రోస్కోపీ అందుబాటులో ఉందని, కుటుంబ నియంత్రణ కొరకు అపెండిక్స్ శాస్త్ర చికిత్సలు కూడా చేస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ తో సమానంగా నేడు మా ప్రభుత్వ ఆసుపత్రి దీటుగా వైద్యం అందిస్తుందని తెలిపారు. లాప్రోపి ద్వారా కుట్టు లేకుండా ఆపరేషన్ చేయవచ్చునని తెలుపుతూ రోగుల సమక్షంలో వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సంవత్సరంలో ఆసుపత్రికి గత ఏడు రోజుల క్రితం బ్రీజర్ బాక్స్ తో కలిపి రూ.1,36,70,1110 విలువగల పరికరాలు మన ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్ చెరువుతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావడం జరిగిందని, ఇందుకు ప్రభుత్వ ఆసుపత్రి, రోగుల తరఫున వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలను మంత్రికి తెలియజేశారు. తదుపరి వాటికి సంబంధించిన పరికరాల కోసం ఆసుపత్రి కమిటీ కలెక్టర్ అనుమతితో 1,50,000 మంజూరు చేయించామని తెలిపారు. మొట్టమొదటిసారిగా ఆసుపత్రిలో పట్టణంలోని శాంతినగర్ కు చెందిన జయచంద్ర, చంద్రబాబు నగరకు చెందిన వేణుగోపాలకు అప్రెంటిక్స్ ఆపరేషన్ చేసి విజయవంతం చేశామని తెలిపారు. తదుపరి ఇద్దరు మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశామని, ఈ ఆపరేషన్ కుట్టు లేకుండా రెండు రంధ్రాలతో చేశామన్నారు. ఇటువంటి ఆపరేషన్లు బయట హాస్పిటల్ లో 25 వేల నుంచి 30 వేల వరకు, అదేవిధంగా కుటుంబ నియంత్రణకు 25 వేల రూపాయలు ఖర్చవుతుందని వారు తెలిపారు. అలాంటిది మా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ ఆపరేషన్లో అన్నియు కూడా ఎన్టీఆర్ వైద్య సేవలు కింద చేస్తున్నామని తెలిపారు. లాపోస్ గ్రూప్ శిక్షణ పొందిన డాక్టర్లు మన ఆసుపత్రిలో అందుబాటులో ఉండటం వల్ల ఆపరేషన్లు మరింత సులువుగా జరుగుతున్నాయని తెలిపారు. విలువైన పరికరాలను ఆసుపత్రికి పంపిణీ చేసినందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నితిన్ కుమార్ రెడ్డి, డాక్టర్ హరి శ్రీనివాస్, డాక్టర్ అనిలా, డాక్టర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ.ఎస్.ఆర్టీసీ ప్రైవేటీకరణ ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలి:- ఏఐటీయూసీ డిమాండ్

సూళ్లూరుపేట (మనస్సులో మాట) మే 22 సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో దగ్గర ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఏఐటియుసి సూళ్లూరుపేట నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటైన ూూ=ూజ ను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టడం వల్ల సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ వల్ల టికెట్ ధరలు అమాంతం పెరిగి, గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం నిలిచిపోయే ప్రమాదం ఉంది. లాభం లేని రూట్లను ప్రైవేట్ ఆపరేటర్లు నడపరు. 50వేల మందికి పైగా ఉద్యోగులు, కార్మికుల ఉపాధికి భంగం కలుగుతుంది వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుంది. 90 ఏళ్లుగా ప్రజల సొమ్ముతో నిర్మించుకున్న డిపోలు, బస్సులు, ఆస్తులు కార్పొరేట్ శక్తుల పరం కావడం అన్యాయం. ూూ=ూజ లాభాల్లో నడుస్తున్న రాష్ట్రాల్లో మనది ఒకటి. నష్టాల పేరుతో ప్రైవేటీకరించడం సరికాదు. నష్టాలు ఉంటే వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి తప్ప, సంస్థను అమ్మేయడం పరిష్కారం కాదు.(ూూ=ూజ)ప్రైవేటీకరణ ప్రతిపాదనను తక్షణమే పూర్తిగాఉపసంహ రించుకోవాలి. సంస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించాలి. కార్మిక సంఘాలతో చర్చించి, ఉద్యోగుల భద్రతకు హామీ ఇవ్వాలి. ప్రజా రవాణా అనేది ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమా లు, ఆందోళనలు చేపడతామని హెచ్చరి స్తున్నాము ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ని యోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసులు ఎఐటియుసి నాయకులు రమణయ్య బాలు శ్రీనివాసులు, చెంచమ్మ, కోటయ్య కనకమ్మ నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ని అర్బన్ మోడల్ సిటీ గా అభివృద్ధి చేయడమే లక్ష్యం

టిడిపి రాష్ట్ర నేత డాక్టర్ 'కోడూరు' చేపట్టిన ప్రయత్నాలకు ప్రభుత్వం సానుకూలం...

నగర అభివృద్ధిపై మంత్రి లోకేష్, సీఎమ్ఓ అధికారుల సానుకూలం..

తిరుపతి జిల్లా బ్యూరో మే 22(మనసులో మాట):
తిరుపతి ని ఆధ్యాత్మిక నగరంతో పాటు ఐటీ హబ్, మోడల్ అర్బన్ సిటీగా అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యమని టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం చెప్పారు. గత మూడు రోజులుగా అమరావతిలో టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి ప్రద్యుమ్న,ఇతర అధికారులతో డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పలుమార్లు కలసి తిరుపతి ని మోడల్ సిటీ తో పాటు ఐటీ హబ్ గా తీర్చిదిద్దే విధంగా సుదీర్ఘంగా చర్చించారు. అందుకు మంత్రి నారా లోకేష్ తో పాటు సీఎంఓ అధికారులు కూడా సుముఖత వ్యక్తం చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో శుక్రవారం విజయవాడలోని ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న ను డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తో పాటు రాష్ట్ర నేతలు పుష్పావతి యాదవ్, కృష్ణ యాదవ్ కలిసి తిరుపతి నగరంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, అభివృద్ధికి చెప్పడాల్సిన పనులపై సుదీర్ఘంగా ప్రద్యుమ్నతో డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం చర్చించారు.
ప్రతిపాదించిన ప్రధాన అంశాలు ఇవే.తిరుపతిని స్పీరుచువల్ క్యాపిటల్, ఐటి ఇన్నోవేషన్ హబ్, క్లీనెస్ట్ పిలిగ్రిమ్ సిటీగా అభివృద్ధి చేయడం.నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రజా రవాణా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడం.నగరపాలక సంస్థ పరిధిలోని ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు, నియంత్రిత వెడ్డింగ్ జోన్ల ఏర్పాటు.రోడ్డు పక్కన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక ఈట్ స్ట్రీట్ జోన్లను ఏర్పాటు చేయడం.తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో 'ప్లాస్టిక్ ఫ్రీ తిరుపతి' అమలు ద్వారా నగర శుభ్రత క్రమశిక్షణ పెంపు.ఈ- షటిల్ (ఎలక్ట్రిక్ మొబిలిటీ) ప్రాజెక్టు ఏర్పాటు చేసి ఆధునిక రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయడం.వంటి కార్యక్రమాల అమలుకు కార్యాచరణ రూపొందించడం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వంటి అంశాలపై టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి ప్రద్యుమ్నతో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అందుకు వారు సానుకూలత వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం కు హామీ ఇచ్చారు.

విద్యుత్ విషయంలో వ్యవసాయ రైతుల పట్ల బాధ్యత వహించాలి

విద్యుత్ ఫీల్డ్ లో పనిచేసే సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి.

తిరుపతి జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ వి చంద్రశేఖర్.

తిరుపతి జిల్లా బ్యూరో మే 22(మనసులో మాట):
తిరుపతి జిల్లా నాయుడుపేట డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయం నందు తిరుపతి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్,డివిజన్ పరిధి అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటుచేసి ఆయన మాట్లాడుతూ విద్యుత్తు విషయంలో ప్రతి ఒక్క అధికారి అప్రమత్తంగా ఉండాలని క్రమ శిక్షణతో బాధ్యతతో వ్యవహరించాలనీ అధికారులు క్రమ శిక్షణతో ఉంటే అదే ప్రవర్తన క్రింది స్థాయి సిబ్బందిలో కూడా ఉంటుందనీ సీనియర్ అధికారులు ఆదర్శంగా నిలవడం ద్వారానే సంస్థలో సమర్థత బాధ్యత పెరుగుతుందన్నారు.....
ప్రభుత్వ లక్ష్యాలను చెరుకోవాలంటే సిబ్బంది అందుబాటులో ఉండడం సమయపాలన పాటించడం పనిలో నిబద్ధత చూపడం అత్యవసరం కొన్ని ప్రాంతాల్లో సిబ్బంది అందుబాటులో లోపం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయని ఎస్.ఈ తెలిపారు.ప్రతి అధికారి తన పరిధిలో పనిచేసే సిబ్బందిని పర్యవేక్షించి ప్రభుత్వ లక్ష్యాలను సమయానికి చేరుకునే విధంగా చర్యలను తీసుకోవాలి అన్నారు.విద్యుత్ అంతరాయాలు తగ్గింపు.
విద్యుత్ సరఫరా అంతరాయం తగ్గించడం అత్యంత ప్రాధాన్యమైన అంశం అని తెలిపారు.అంతరాయం వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా ముందస్తుగా మెయింటెనెన్స్ చేపట్టాలనీ లైన్ ఇన్స్పెక్షన్ లూజ్ లైన్స్ సరి చేయడం చెట్ల కొమ్మలను తొలగించడం అంటే చర్యలు క్రమం తప్పకుండా చేపట్టి,ముందస్తు జాగ్రత్త చర్యల ద్వారా ట్రాన్స్ఫార్మర్ లోడ్ బ్యాలెన్స్ మరియు లైన్ ఇన్స్పెక్షన్,లూజ్ లైన్స్ సరి చేయడం,చెట్ల కొమ్మలను తొలగించడం చర్యలు క్రమం తప్పకుండా చేసి ముందస్తు జాగ్రత్త చర్యల ద్వారా మాత్రమే సేవల నాణ్యత పెరుగుతుందన్నారు.....
విద్యుత్ విషయంలో వ్యవసాయ సేవలు రైతుల పట్ల బాధ్యత.
రైతులకు సేవ చేయడం మన ప్రధాన కర్తవ్యం అని ఎస్ ఈ స్పష్టం చేశారు.ప్రకృతి వైపరీత్యాల వలన రైతుల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారనీ కాబట్టి వ్యవసాయ విద్యుత్ సేవలో పునర్దీకరణలో ఆలస్యం లేకుండా వెంటనే చర్యలు తీసుకోనీ రైతులకు సేవ చేయడం మన ప్రధాన కర్తవ్యం అని స్పష్టం చేశారు.ఫీల్డ్ ఇన్స్పెక్షన్లు,రివ్యూ మీటింగ్లు ఎస్.ఈ. సర్కిల్లోని డివిజన్ పరిధి కార్యాలయంలో రివ్యూ మీటింగ్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు..ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం అని అన్నారు..ఫీల్డ్ లో పనిచేసే సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రెవెన్యూ కలెక్షన్లను వేగవంతం చేయాలన్నారు.కంపెనీ ఆర్థిక పురోగతి ఉంటేనే మనం అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించగలం అనీ ఎస్.ఈ చంద్రశేఖర్ కొనియాడారు...
ఈ కార్యక్రమంలో ఎస్ఏఓ శ్రీనివాసులు,నాయుడుపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై శ్రీనివాసులు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, వరప్రసాద్ రెడ్డి,శేఖర్,శీనయ్య,ఏ ఏ.ఓ శ్రీలత,ఏఈలు శివ శంకర్, హరికృష్ణ,అనిల్,మురళి, జగదీష్,అశోక్,అంజాద్ ఖాన్ పాల్గొన్నారు.

దువ్వూరు మునిశేఖర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు

-మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

దువ్వూరు మునిశేఖర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువురు వైఎస్ఆర్సిపి ప్రముఖులు.

సూళ్లూరుపేట (మనస్సులో మాట) మే 22
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ దువ్వూరు మునిశేఖర్ రెడ్డి అకాల మరణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించే వ్యక్తి దువ్వూరు శేఖర్ రెడ్డి అని కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు మాట్లాడుతూ దువ్వూరు మునిశేఖర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన వ్యక్తి అని, ఇలాంటి వ్యక్తిని దేవుడు ఇంత త్వరగా తీసుకెళ్లడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తీరని లోటు అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దువ్వూరు ముని శేఖర్ రెడ్డి పాత్ర చాలా ముఖ్యమైందని, మునిశేఖర్ రెడ్డితో ఎప్పుడు మాట్లాడిన పార్టీ బలోపేతం, విధి విధానాలు, పార్టీ అధికారం లోకి రావడం గురించే ప్రస్తావించే వాడని, దువ్వూరు మునిశేఖర్ రెడ్డి మరణం సూళ్లూరుపేట నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపి నాయకులకు తీరని లోటుని తెలిపారు. దువ్వూరు ముని శేఖర్ రెడ్డి ఆత్మకు ప్రశాంతత కలగాలని, వాళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

తిరుచానూరు ఫ్లై ఓవర్ నుండి దామినేడు వరకు గల జాతీయ రహదారి పనుల్లో భాగంగా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట)మే 22 తిరుచానూరు ఫ్లై ఓవర్ నుండి దామినేడు వరకు గల జాతీయ రహదారి పనుల్లో భాగంగా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనీ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జాతీయ రహదారి -71 విస్తరణ పనుల్లో భాగంగా తిరుపతి రూరల్ మండలం సి మల్లవరం క్రాస్ నుండి దామినేడు హౌసింగ్ కాలనీ వరకు గల ప్రధాన సమస్య అయిన పేరూరు సప్లై ఛానల్ నిర్మాణశీ రామానుజ పల్లి జాతీయ రహదారి నందు గల కాలనీ డ్రైనేజీ సమస్య, తిరుచానూరు ఫ్లైఓవర్ వద్ద నుండి దామినేడు హౌసింగ్ కాలనీ వరకు గల డ్రైనేజీ సమస్యపై ఆర్డబ్ల్యూఎస్, జిల్లా పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్, తుడా, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు, అనంతరం
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ, జిల్లా పంచాయతీ అధికారులను డ్రైనేజీ సమస్యల పరిష్కారం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వారంలోపు పంపాలని తెలిపారు. ప్రధానంగా జాతీయ రహదారి వెంబడి నివాసం ఉన్న స్థానికులకు డ్రైనేజ్ సమస్య ఉందని, జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా దీర్ఘకాలిక పరిష్కార దిశగా పనులను పూర్తి చేయుటకు నిధులను మందులు చేయడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి వెంబడి నివాసం ఉన్న స్థానికులు పక్కా డ్రైనేజ్ సమస్య లేక జిల్లా కలెక్టర్ గారికి పలుమార్లు విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ నరేంద్ర కుమార్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీలాదేవి, ఇరిగేషన్ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, తుడా ఎస్ ఈ రవీంద్ర, కార్పొరేషన్ ఎస్ ఈ శ్యాంసుందర్.. తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతలను ఇబ్బంది పెడుతున్న జేసీ తీరుపై చర్యలు తీసుకోవాలి: పాపారెడ్డి

వాకాడులో అధికారుల తీరుపై మండిపడ్డ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులతో నెట్టిస్తారా?.. వేదికపైనే అధికారులను నిలదీసిన పాపారెడ్డి!

"ప్రధానమంత్రి మోడీ ఫోటో ఎక్కడ?".. అధికారులను నిలదీసిన నాయకులు!

తిరుపతి జిల్లా అధికారులు పక్కనే ఉన్న నెల్లూరు జిల్లాను చూసి పనితీరు నేర్చుకోవాలి: బీజేపీ నేత హితవు!

ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వ భాగస్వామ్య పక్షాల నాయకులంతా ఒక్కటిగా నిలబడాలి! - రాజకీయ విశ్లేషకులు

జేసీ గోవిందరావు సమక్షంలో ప్రజాప్రతినిధుల గొంతు నొక్కేలా అధికారుల ప్రవర్తన సాగడం నిరంకుశత్వానికి అద్దం పడుతోంది - రాజకీయ విశ్లేషకులు

అధికారులపై నమ్మకం లేకే సమస్యల పరిష్కార వేదికకు దూరంగా ఉన్న అర్జీదారులు; అవినీతిపై ప్రభుత్వ పెద్దలకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక!

కూటమి ప్రభుత్వంలోనే బీజేపీ నేతలను ఇబ్బంది పెడుతున్న జేసీ తీరుపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్!

నెల్లూరు జిల్లా బ్యూరో / వాకాడు (మనసులో మాట) మే 22: "ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్, గూడూరు నియోజకవర్గంలోని వాకాడు, చిట్టమూరు మండలాల ఉమ్మడి సమావేశం వాకాడు మండలంలో జరిగింది. ఈ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ (జెసి) ఆర్. గోవిందరావు, సూళ్లూరుపేట ఆర్డీవో దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. అయితే, ఈ వేదికపై ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారుల వైఫల్యాన్ని ఎండగడుతూ తిరుపతి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

మాట నిలబెట్టుకోని జాయింట్ కలెక్టర్!

ఈ సందర్భంగా పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, మూడు నాలుగు నెలల క్రితం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమంలో తమ ఊరి సమస్యలపై జాయింట్ కలెక్టర్ గోవిందరావుకు అర్జీలు ఇచ్చామని గుర్తుచేశారు. ఆ రోజు వారం రోజుల్లోనే సమస్యలను పరిష్కరిస్తామని జెసి హామీ ఇచ్చారని, దాంతో తామంతా ఎంతో సంతోషించామని చెప్పారు. కానీ, నెలలు గడుస్తున్నా ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని.. జెసి కేవలం మాటకారే తప్ప చేతకాని వారని ఆయన ఆరోపించారు.

ప్రజా సమస్యలపై మాట్లాడితే పోలీసులతో నెట్టిస్తారా?

గతంలో ఇచ్చిన అర్జీలపై ఎంతవరకు పరిష్కారం చూపారని తాను జెసిని అడగగా .. ఆయన సమాధానం చెప్పలేక, పోలీసుల చేత నెట్టించేలా చేశారు అని పాపారెడ్డి తెలిపారు.

?"నేను నా సొంత భూమి కోసం మాట్లాడటం లేదు.. ప్రజా సమస్యల పైన ప్రశ్నిస్తే పోలీసులతో నెట్టిస్తారా? మేము కూటమి ప్రభుత్వంలో భాగస్వాములం కాదా? మేము అధికారంలో లేమా?" అని ఆయన అధికారులను నిలదీశారు.

తిరుపతి జిల్లా అధికారులు నెల్లూరును చూసి నేర్చుకోవాలి!-పాపారెడ్డి

గత 30 ఏళ్లుగా (1997 నుండి) తాను రాజకీయాల్లో ఉన్నానని, ఒకప్పుడు చిన్న అవినీతి జరిగితే రాత్రికి రాత్రే సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకునే వారని గుర్తుచేశారు. ప్రస్తుతం తిరుపతి జిల్లాలో కలెక్టర్ పట్టించుకోకపోవడం వల్లే కింది స్థాయి అధికారులు చలనం లేకుండా పని చేస్తున్నారని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. సమస్యల పరిష్కారంలో తిరుపతి జిల్లా అధికారులు పక్కనే ఉన్న నెల్లూరు జిల్లాను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశం లేకపోతే జెసి వెంటనే ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని, వేరొక అధికారి వస్తేనైనా తమ సమస్యలు తీరుతాయని వారు అన్నారు.

జర్నలిస్టుల ఫోన్లు ఆపించిన జెసి!

?సమావేశంలో బీజేపీ నేత నిలదీస్తున్న సమయంలో అక్కడే ఉన్నటువంటి జర్నలిస్టులను కూడా "ఫోన్లు ఆపండి" అని జాయింట్ కలెక్టర్ ఆదేశించడం గమనార్హం. అధికారులు తప్పులను కప్పిపుచ్చుకునేందుకే మీడియాను నియంత్రించే ప్రయత్నం చేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పరిష్కారం లేకే రాని అర్జీదారులు - ప్రభుత్వ దృష్టికి అవినీతి!- పాపారెడ్డి

ఈ సభకు కేవలం అధికారులు మాత్రమే వచ్చారని, అర్జీదారులు ఎవరూ రాలేదని.. అధికారులపై నమ్మకం లేకపోవడం వల్లే ప్రజలు ఈ పరిష్కార వేదికకు దూరంగా ఉన్నారని పాపారెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో '1100'కు ఫోన్ చేస్తే సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేవని, ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదన్నారు. ఇప్పటి నుంచైనా ఇక్కడ జరుగుతున్న అవినీతి, వైఫల్యాలపై ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలోనే బీజేపీ నాయకులను ఇబ్బంది పెడుతూ, ప్రశ్నిస్తే పోలీసులతో నెట్టించేలా ప్రవర్తిస్తున్న జెసి తీరుపై కూటమి ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి డిమాండ్ చేశారు.

కూటమి నాయకత్వం ఒక్కటిగా నిలవాలి!

వాకాడు ఉమ్మడి సమావేశంలో చోటుచేసుకున్న తాజా సంఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వ పెద్దలు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది. సొంత పనుల కోసం కాకుండా, కేవలం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పేదల పక్షాన నిలబడి పోరాడే నాయకులకు ప్రజల మరియు తోటి ప్రజాప్రతినిధుల మద్దతు ఉండాల్సిన అవశ్యకత ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

?ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పక్షాల నాయకులంతా తాము ప్రజల కోసం ఒక్కటిగా ఉన్నామని నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాకాడు మండలంలో సామాన్యుడికి, పేదవాడికి సత్వరమే రెవెన్యూ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రెండేళ్లుగా వర్ణనాతీతమైన ఇబ్బందులు

గత రెండేళ్లుగా వాకాడు మండలంలో పేదలకు సరైన

రెవెన్యూ సేవలు అందక, తమ భూ సమస్యల పరిష్కారం కాక వారు పడుతున్న ఇబ్బందులు, బాధలు వర్ణనాతీతంగా మారాయి. కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా ఫలితం లేకపోవడంతో సామాన్యులు విసిగిపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యల త్వరితగతిన పరిష్కారం కోసం అనేక ప్రతిష్టాత్మక లక్ష్యాలను, 'రెవెన్యూ క్లినిక్' వంటి కార్యక్రమాలను నిర్దేశించింది. ప్రభుత్వ లక్ష్యాలు కాగితాల మీద బాగానే ఉన్నప్పటికీ, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అధికారుల తీరు మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది.

ప్రశ్నిస్తే గొంతు నొక్కే ప్రయత్నమా?

ప్రజా సమస్యల పరిష్కార వేదికలపైనే బాధితుల పక్షాన నిలబడి ప్రశ్నించిన ప్రజాప్రతినిధులు, నాయకుల గొంతు నలిపివేయాలని అధికారులు ప్రయత్నిస్తే ఇక ప్రభుత్వ ఆశయాలు ఎలా నెరవేరుతాయని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇవాళ వాకాడు ఉమ్మడి సమావేశంలో జేసీ గోవిందరావు సమక్షంలో జరిగిన ఉద్రిక్త సంఘటనే ఇందుకు సజీవ సాక్ష్యమని పలువురు గుర్తుచేస్తున్నారు. సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, నిలదీసిన వారిని పోలీసులతో నెట్టించడం, మీడియా ఫోన్లను ఆపించడం వంటి చర్యలు అధికారుల నిరంకుశత్వానికి అద్దం పడుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మండల అభివృద్ధే ధ్యేయంగా పనిచేద్దాం

వరదయ్యపాలెం మండల మీట్ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.

రోడ్లు, వంతెనలు నిర్మాణ పనులపై ఎమ్మెల్యే ఆరా.

రిపోర్టర్ నాగార్జున తండ్రి భౌతిక కాయానికి ఎమ్మెల్యే నివాళి.

మండల అభివృద్ధే ధ్యేయంగా పని చేద్దామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు.

తిరుపతి జిల్లా బ్యూరో మే 22(మనసులో మాట): శుక్రవారం వరదయ్య పాలెం ఎంపిడిఓ కార్యాలయం లో నిర్వహించిన సాదారణ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని ప్రసంగించారు.మండలంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని నిధులు మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వడ దెబ్బ వంటి సమస్యతో ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లు, సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు.

ఇక నియోజకవర్గంలో పూర్తయిన గ్రామ సచివాలయ భవనాలు, ఆరోగ్య కేంద్రాలు, రైతు సేవా కేంద్ర భవనాలను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు. అనంతరం శాఖల వారీగా తమ ప్రగతి నివేదికలను అధికారులు సభలో చదివి వినిపించారు.వంతెనలు, రోడ్లు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి. వరదయ్య పాలెం మండలం లో నిర్మాణ దశలో ఉన్న వంతెనలు, రోడ్లు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇంజనీరింగ్ ఉన్నతాధికారులకు సూచించారు.

రూ.20 లక్షలతో గోవర్ధన పురం వంతెన నిర్మాణం, రూ.3 కోట్లతో పాండూరు రోడ్డు నిర్మాణం, రూ.2.50 కోట్ల తో తడా నుండి శ్రీ కాళహస్తి వరకు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమైందని, వాటిని త్వరగా పూర్తి చేయాలని డీఈ, ఏఈ లకు ఎమ్మెల్యే సూచించారు.చలపతి భౌతిక కాయానికి ఎమ్మెల్యే ఆదిమూలం నివాళి.వరదయ్య పాలెం మండలం పాండూరు ఒడ్డి పాలెం కు చెందిన ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ నాగార్జున తండ్రి చలపతి(84) పరమపదించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మధ్యాహ్నం రిపోర్టర్ నాగార్జున స్వగ్రామానికి చేరుకొని ఆయన తండ్రి భౌతిక కాయానికి నివాళి అర్పించారు.అనంతరం రిపోర్టర్ నాగార్జున, అతని

కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జలధార-జలహారతి కార్యక్రమంలో అంధనాలగుంట చెరువు వరవకాలువ పనుల పరిశీలన

ఏర్పేడు మే 22 (మనసులో మాట) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార-జలహారతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా అంధనాలగుంట చెరువు వరవకాలువ పనులను ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలించారు. చెరువుకు నీటి సరఫరా సక్రమంగా అందేలా చేపడుతున్న పనుల పురోగతిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వరవకాలువలో జరుగుతున్న తవ్వకాలు, మురుగు తొలగింపు, నీటి ప్రవాహ మార్గాల విస్తరణ తదితర పనులను పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. చెరువులు, కాలువల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన నీటి నిల్వ సామర్థ్యం కూడా మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల సంరక్షణకు జలధార-జలహారతి కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డబ్ల్యూఆర్‌వో రాధాకృష్ణమూర్తి, ఈఈ శివారెడ్డి, డీఈఈ ఆదినారాయణనాయుడు, ఏఈఈ బొర్రా జయకుమార్ పాల్గొన్నారు. స్థానిక సిబ్బంది, కార్మికులకు పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు.

ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

-జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 22
సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం, వాకాడు మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేంద్ర రెడ్డితో కలసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకాడు మరియు చిట్టమూరు తహసీల్దార్లు, మండల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వాకాడు మండలానికి సంబంధించిన రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖలు మరియు ఇతర శాఖలకు సంబంధించిన అర్జీలు నమోదైనట్లు తెలిపారు. ప్రజల సమస్యలను శాఖల వారీగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వాకాడు మండలానికి సంబంధించి 131 అర్జీలు అందగా, వాటిలో 123 అర్జీలు పరిష్కరించడమైనదని తెలిపారు. అలాగే చిట్టమూరు మండలానికి సంబంధించి 49 అర్జీలు అందగా, అందులో 47 అర్జీలు పరిష్కరించడమైనదని వివరించారు. డీకేటీ పట్టాల కొరకు వచ్చిన అర్జీల విషయమై జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత దరఖాస్తులను పరిశీలించి అసైన్మెంట్ రివ్యూ కమిటీ ఏర్పాటుకు సిఫార్సు చేయాలని వాకాడు తహసీల్దారును ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు కావడానికి అధికారులు ప్రజలతో సమన్వయం కలిగి పనిచేయాలని సూచించారు. ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించి ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం కల్పించేలా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వెంకప్పకోటలో "ఒక నెల--ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు" కార్యక్రమం ప్రారంభం

వెంకప్పకోటను సమస్యల రహిత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం.

నాలుగు విడతల్లో గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం.

.....జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

అన్నమయ్య బ్యూరో మనసులో మాట , మే 22 :
వెంకప్పకోటను సమస్యల రహిత ఆదర్శ గ్రామంగా దిద్దేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.
శుక్రవారం ఉదయం మదనపల్లి మండలం,వెంకప్ప కోట గ్రామంలో "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు " కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు..జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి లతో కలసి పాల్గొని అర్జీలను స్వీకరించారు.
జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు " కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల ఒక నియోజకవర్గంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, నాలుగు విడతల్లో అధికారులు గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

ఈ నెల 7, 8 తేదీలలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను రెవెన్యూ శాఖ మరియు ఇతర శాఖలు ఎలా పరిష్కరిస్తున్నాయనే అంశంపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో విస్తృతంగా చర్చ జరిగినట్లు తెలిపారు. ఆ సదస్సులో వచ్చిన సూచనల మేరకు గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి ఈ ప్రత్యేక కార్యాచరణ రూపొందించ బడిందన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి సందర్శన లో గ్రామంలోని సమస్యలను గుర్తించి నమోదు చేయడం, రెండో మరియు మూడో సందర్శనలో వాటిని పరిష్కరించడం, నాలుగో విజిట్‌లో సంబంధిత ఉత్తర్వులు, పత్రాలు, ప్రొసీడింగ్స్ కాపీలను ప్రజలకు అందజేయడం జరుగుతుందని వివరించారు. గ్రామాల వారీగా ఈ విధానాన్ని అమలు చేస్తే భూవివాదాలు, రెవెన్యూ సమస్యలు, ఇతర పెండింగ్ అంశాలను సమగ్రంగా పరిష్కరించగలమని తెలిపారు.

ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లాలో తొలి కార్యక్రమాన్ని మదనపల్లి మండలం వెంకటప్పకోట గ్రామంలో ప్రారంభించినట్లు చెప్పారు. గ్రామ ప్రజలు కలెక్టరేట్ లేదా ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అధికారుల బృందమే గ్రామానికి వచ్చి సమస్యలను నమోదు చేసుకుంటుందని పేర్కొన్నారు.

ఈ సదస్సులో భూసంబంధిత సమస్యలు, పట్టాదార్ పాస్ బుక్,సబ్ డివిజన్ లోపాలు, పేర్లలో పొరపాట్లు, వారసత్వ మ్యుటేషన్లు, 22ఎ సమస్యలు, డాటెడ్ ల్యాండ్స్ సమస్యలు, గ్రామానికి సంబంధించిన సమస్యలు, తదితర అంశాలను నమోదు చేసి, వచ్చే మూడు వారాల్లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
కావున గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.
జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సత్వరమే ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్, విద్య, వైద్య, అగ్రికల్చర్,హార్టికల్చర్,గృహ నిర్మాణం, డ్వామా, తదితర మండల స్థాయి అధికారులు గ్రామంలో చేపడుతున్న పనులను పర్యవేక్షించి,పరిశీలించి సమస్యలను పుట్టించి వాటి పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు.
మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నెలలో నాలుగు సార్లు అధికారులు సందర్శించి సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు.

మదనపల్లి నియోజకవర్గంలో వేంకప్పకోట గ్రామం ఎంపిక కావడం గ్రామ ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. రెవెన్యూ, రహదారులు, పాఠశాలలు, అంగన్‌వాడీలు తదితర సమస్యలను ప్రజలు అధికారులకు తెలియజేయాలని సూచించారు. వాటిని పరిష్కరించేందుకు అధికారులంతా కృషి చేస్తారని అన్నారు. గ్రామాన్ని సందర్శిస్తూ సమస్యల పరిష్కార పురోగతిని సమీక్షించి, ప్రజల సహకారంతో వేంకప్పకోటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ - 25,పౌర సరఫరాలు - 1, రోడ్లు, భవనాల శాఖ - 1, ఏపీ ఎస్పీడీసీఎల్ - 1,ఇతర గ్రామ సమస్యలు - 3 వివిధ రకాల సమస్యలపై మొత్తంగా 31 అర్జీలను దరఖాస్తుదారులు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.
ఈ కార్యక్రమంలో మదనపల్లి ఇంచార్జ్ తాసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో తాజ్ మసూద్, పంచాయతీరాజ్,వ్యవసాయ, విద్య, వైద్య, నీటిపారుదల, తదితర శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ పనుల్లో నాణ్యతపై రాజీ లేదు

విద్యుత్ రంగ అభివృద్ధి పనులపై సమీక్ష

రాష్ట్ర ఎనర్జీ మంత్రి గొట్టిపాటి రవికుమార్

కడప, మే 22(మనసులో మాట): కడపలోని హోటల్ హరిప్రియ లో గురువారం ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎనర్జీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లాలో జరుగుతున్న విద్యుత్ రంగ అభివృద్ధి పనుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ పనుల అమలులో వేగం, నాణ్యత రెండూ సమానంగా ఉండాలని స్పష్టం చేశారు. పనులు నిర్దిష్ట గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పురోగతి, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ గృహాలకు జరుగుతున్న సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచిస్తూ, పనుల నాణ్యతను ప్రతిరోజూ పర్యవేక్షించాలని విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులను ఆదేశించారు. రైతులకు పగటి పూట ఉచిత వ్యవసాయ విద్యుత్ సరఫరాను మరింత బలోపేతం చేసేందుకు ప్రధానమంత్రి కుసుమ్ పథకం అమలును వేగవంతం చేయాలని తెలిపారు. ఈ పథకం ద్వారా పంప్‌సెట్లకు సోలార్ ఆధారిత విద్యుత్ అందించడంతో రైతులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధికి కీలకమైన మూడు దశల 24 గంటల విద్యుత్ సరఫరా బలోపేతానికి సంస్కరించిన పంపిణీ రంగ పథకం కింద రూ.465.03 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

కారుణ్య నియామకాలపై ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. అర్హులైన కుటుంబాలకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా అధికారులు త్వరిత చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలకు పరిహారం చెల్లింపులు ఆలస్యం కాకుండా వెంటనే విడుదల చేయాలని, ఫీల్డ్ స్థాయిలో భద్రతా చర్యలను కఠినంగా అమలు చేయాలని తెలిపారు. లైన్‌మెన్, ఫీల్డ్ సిబ్బందికి భద్రతా పరికరాల వినియోగం తప్పనిసరి చేయాలని సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త వ్యవసాయ విద్యుత్ సేవలను వేగంగా మంజూరు చేయాలని, అర్హులైన రైతులకు సేవలు అందించడంలో ఆలస్యం జరగకుండా సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి విద్యుత్ సరఫరా నాణ్యతను మరింత మెరుగుపరచాలని విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులకు సూచించారు. అనంతరం విద్యుత్ ప్రసరణ సంస్థ అధికారులతో సమావేశమై పంపిణీ వ్యవస్థకు అవసరమైన పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజినీర్లు ఎస్. రమణ, కృష్ణ కుమార్, సూపరింటెండింగ్ ఇంజినీర్లు సోమా శ్రీనివాసులు, శ్రీరామచంద్రమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, గుత్తేదారులు పాల్గొన్నారు.

త్వరలో మూతపడనున్న సత్యవేడు సబ్ జైలు

తిరుపతి జిల్లా బ్యూరో మే 22(సత్యవేడు) (మనసులో మాట):తిరుపతి జిల్లా సత్యవేడు సబ్ జైలును త్వరలోనేమూసివేయనున్నారు.

ప్రస్తుతం స్థానిక రెవెన్యూ కార్యాలయానికి పక్కనే కొనసాగుతున్న సబ్ జైల్ భవనాలు మరమ్మతుకు గురయ్యాయి. ప్రధానంగా రిమాండ్ ఖైదీలను ఉంచుతున్న జైలు గదులు బ్రిటిష్ హయాంలో నిర్మించారు. ఈ నేపథ్యంలో రిమాండ్ ఖైదీలు ఉంటున్న గదులకు సంబంధించి గోడలు,స్లాబ్ బీటలు వారాయి.ఈ క్రమంలో వర్షం పడితే జైలు గదులన్నీ వర్షంతో నిండిపోవడంతో రిమాండ్ ఖైదీలకు అసౌకర్యంగా మారింది.సబ్ జైలు చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కూడా బలహీనపడింది.దీన్ని ఆశరా చేసుకొని గతంలో రిమాండ్ ఖైదీలు కూడా కొందరు తప్పించుకుని పరారు కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని మళ్లీ అదుపులోకి తీసుకొని సబ్ జైలుకు తరలించిన సందర్భాలు అనేకం ఉన్నాయి.దీన్ని దృష్టిలో ఉంచుకొని మరమ్మతుకు గురైన సబ్జైలు గదులను బాగు చేయించడానికి జైలు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు.

ఇందులో భాగంగా ఇటీవల ఇంజనీరింగ్ అధికారులు సత్యవేడు సబ్ జైలును సందర్శించి రిమాండ్ ఖైదీలు ఉన్న జైలు భవనాలను పరిశీలించారు.అయితే సబ్ జైలు గోడలు స్లాబ్ బలహీనపడడంతో మరమ్మత్తు చేసిన ప్రయోజనం లేదని ఇంజనీరింగ్ విభాగం అధికారులు నివేదిక సమర్పించినట్లు సమాచారం.

దీంతో కొత్త భవనాన్ని నిర్మించడానికి నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలతో ప్రతిపాదనను సిద్ధం చేసి జైలు ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆమోదానికి పంపారు. అయితే నిధులు విడుదల కావాల్సి ఉంది.ఇదిలా ఉండగా సబ్ జైలు గోడలు,స్లాబ్ ఎప్పుడు కూలుతుందో నన్న ఆందోళన సబ్ జైల్ అధికారులలో నెలకొంటుంది.దీన్ని దృష్టిలో ఉంచుకొని సత్యవేడులో కొత్త సబ్ జైలు భవనాలను నిర్మించే వరకు తాత్కాలికంగా ప్రస్తుత సబ్ జైల్లో మూసివేయాలని ఈనెల 11వ తేదీన జైలు డీజీ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిసింది.సబ్ జైలు మూసివేతపై ఇప్పటికే సత్యవేడు జ్యుడీషియల్ కోర్టుకు సమాచారం అందించామని సబ్ జైలు ఇన్చార్జి సూపర్డెంట్ వాసు పేర్కొన్నారు.

న్యాయస్థానం నుంచి అనుమతి రాగానే సబ్ జైల్ మూసివేసే అవకాశాలు ఉన్నాయి.అయితే పుత్తూరు,నగరి వంటి ప్రాంతాల్లో సబ్ జైలు లేకపోవడం వల్ల అక్కడ రిమాండ్ ఖైదీలను కూడా సత్యవేడు సబ్ జైలుకు తరలిస్తున్నారు.

ఈ క్రమంలో ఇక్కడ కూడా సబ్ జైలు మూతపడనున్న నేపథ్యంలో సత్యవేడు,నగిరి, పుత్తూరు పరిధిలోనే రిమాండ్ ఖైదీలను చిత్తూరు కు,తిరుపతికి తరలించే పరిస్థితి లేకపోలేదు.పైగా రిమాండ్ ఖైదీలను దాదాపు 100 కిలోమీటర్ల దూరం వరకు పోలీసులు తరలించే పరిస్థితి రావడం భద్రతాపరంగా కూడా ఒక సవాలుగా మారే అవకాశాలు లేకపోలేదు.సబ్ జైలు తాత్కాలికంగా మూసి వేసే అంశంపై జిల్లా జైలు ప్రధాన అధికారి రవిబాబును వివరణ కోరగా దెబ్బతిన్న సబ్ జైలు భవనాలను మరమత్తు చేయడానికి వీలు లేకుండా పోవడంతో తాత్కాలికంగా మూసివేస్తున్నామ న్నారు.కొత్త భవనాలను నిర్మించడానికి అవసరమైన నిధులు కోసం ప్రభుత్వ ఆమోదానికి పంపామన్నారు.ఏది ఏమైనా దీనిపై పాలకులు స్పందించి సత్యవేడు సబ్ జైలు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సి ఉంది.

చెన్నూరులో అర్ధరాత్రి ఉరుములు మెరుపులు పెనుగనులతో భారీ వర్షం

చెన్నూరు, మనసులో మాట,మే,22

చెన్నూరు మండల వ్యాప్తంగా గురువారం అర్ధరాత్రి పెనుగాలులు ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఏ కదాటిగా 45 నిమిషాల పాటు భారీ వర్షం కురవడంతో 43 మిల్లీమీటర్ల వర్షపాతం చెన్నూరులో నమోదయింది. ఈ మేరకు చెన్నూరు తాసిల్దార్ కార్యాలయంలో వర్షపాతం నమోదు చేశారు. భారీ వర్షంతో ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. శుక్రవారం ఉదయం నుంచి కూడా కాస్త వాతావరణం చల్లబడినప్పటికీ మధ్య మధ్యలో ఎండ వేడిమి తన ప్రతాపం చూపించింది. మొత్తం మీద భారీ వర్షం కురవడంతో చెన్నూరు మండల ప్రజలు కొంతమేరకు ఉపశమనం పొందారు.

మహిళ సాధికారతే సమాజ పురోగతికి నిజమైనపునాది, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 22

మహిళల భద్రత, మహిళ సాధికారత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమంలో భాగంగా రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజులమండ్యం ఆర్‌పీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ మహిళ సాధికారత అనేది కేవలం ఒక నినాదం కాదు, సమాజ నిర్మాణానికి అత్యంత కీలకమైన శక్తి అని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన మరియు ఆత్మవిశ్వాసంతో ముందుకు వస్తే కుటుంబాలు బలపడటమే కాకుండా సమాజం సురక్షితంగా, అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు.

మహిళలు తమ హక్కులు, చట్టపరమైన రక్షణలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు. మహిళలపై వేధింపులు, గృహ హింస, సైబర్ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి మహిళ ఆత్మగౌరవంతో, భద్రతతో జీవించే వాతావరణం కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారులపై వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. మొదటి తప్పుకే రౌడీషీట్ నమోదు చేసి, పునరావృతమైతే పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్నారుల రక్షణ కోసం స్కూల్స్, కాలేజీలు, మహిళా సంఘాలతో కలిసి నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుష్ప్రభావాలు, డ్రగ్స్ వినియోగం వంటి అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత సెల్‌ఫోన్ వినియోగాన్ని నియంత్రణలో ఉంచి, తమ సమయాన్ని విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యక్తిత్వ వికాసానికి వినియోగించాలని పిలుపునిచ్చారు.అత్యవసర సమయాల్లో మహిళలు మరియు ప్రజలు పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ 'శక్తి' యాప్, డయల్-112, మహిళా సహాయ నెంబర్-181, సైబర్ హెల్ప్‌లైన్-1930, చైల్డ్ లైన్-1098 సేవలపై సమగ్ర అవగాహన కల్పించారు సమాజంలో జరిగే తప్పులను చూసి మౌనంగా ఉండకుండా ప్రతి పౌరుడు ఒక బాధ్యతగల వ్యక్తిగా వ్యవహరించి పోలీసులకు సమాచారం అందిస్తేనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుంది. మహిళల భద్రత, యువత భవిష్యత్తు, సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డీఎస్పీ శ్రీ వై. శ్రీనివాసరావు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీమతి శ్రీలత ,ఎస్సీ డీఎస్పీ శ్రీమతి గీతా కుమారి ,గాజులమండ్యం, రేణిగుంట, ఏర్పేడు సీఐలు మంజునాథ్ రెడ్డి, జయచంద్ర, శ్రీకాంత్ రెడ్డి, ఎండీవో రవిచంద్ర, పీహెచ్‌సీ డాక్టర్ చక్రపాణి, సీడీపీవో కృష్ణవేణి, ఎస్సైలు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

టీటీడీ ఇఓ హామీతో స్విమ్స్ లో ఆమరణ దీక్షలు వాయిదా

గురువారం నాటి రాత్రి సిఐటియు నేతలతో జేఇఓ శరత్ చర్చలు

మూడు నెలల్లో సమస్య పరిష్కారం రాతపూర్వక హామీని అందించిన డైరెక్టర్ ఆర్వి కుమార్

సిఐటియు నేతల ఆమరణ దీక్ష ప్రకటనతో రెండు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు

ఇఓ హామీతో 85 రోజులుగా సాగుతున్న రిలే దీక్షల విరమణ

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 22
స్విమ్స్ ఆసుపత్రిలో శుక్రవారం నుండి సిఐటియు ఆధ్వర్యంలో తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షలు వాయిదా పడ్డాయి. టీటీడీ ఇఓ స్వయంగా జోక్యం చేసుకోవడం, జేఇఓ శరత్ చర్చల్లో పాల్గొనడం, డైరెక్టర్ ఆర్ వి కుమార్ రాతపూర్వ హామీని కార్మికులకు అందించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నడుమ కార్మికులు తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షలు, రిలే దీక్షలను వాయిదా వేస్తున్నట్టు యూనియన్ నేతలు ప్రకటించారు. సమస్య నేపథ్యం ఇలా ఉంది. స్విమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న 816 మంది కార్మికుల సమస్యల పరిష్కారంలో సాగుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ స్విమ్స్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో గత 85 రోజులుగా రిలే దీక్షలు సాగుతున్న విషయం విధితమే.
ఉద్యమ సమయంలో రూకేష్ బాబు అనే కార్మికుడు మరణించడం కుమారి అనే మహిళ కార్మికురాలు గుండెపోటుకు గురికావడం లాంటి ఘటనలు స్విమ్స్ ఆసుపత్రిలో తీవ్ర ఉద్రిక్తత కు కారణాలయ్యాయి.
ఇలాంటి పరిస్థితులలో శుక్రవారం నాటి నుంచి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిఐటియు నగర నేత కే. వేణుగోపాల్ మరికొందరు కార్మికులు ఆమరణ దీక్షలకు సన్నద్ధమయ్యారు. దీంతో ఆసుపత్రి ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.నష్ట నివారణకు టీటీడీ ఈఓ ముద్దాడ రవిచంద్ర రంగంలోకి దిగి సిఐటియు నేతలతో మాట్లాడారు. కార్మికులకు జరిగిన నష్టాన్ని సిఐటియు నేత కందారపు మురళి ఇఓ రవిచంద్ర కి వివరించారు. గత నాలుగేళ్లలో ఒక్కో కార్మికుడు ఐదు లక్షల రూపాయలు నష్టపోయారని ఇఓకు తెలిపారు. సమస్య పరిష్కారానికి తానే బాధ్యత తీసుకుంటానని ఇఓ హామీ ఇచ్చారు. తన ప్రతినిధిగా సీనియర్ ఐఏఎస్ అధికారి జేఈఓ శరత్ ను గురువారం నాటి రాత్రి చర్చలకు పంపారు. స్విమ్స్ ఆసుపత్రిలోని డైరెక్టర్ ఛాంబర్ లో గురువారం రాత్రి జెఇఓ శరత్ తో సిఐటియు నేతలు కందారపుమురళి, వినాగరాజు, కె వేణుగోపాల్ మరియు స్విమ్స్ కార్మిక నేతలతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. కార్మికులకు జరిగిన అన్యాయాన్ని నేతలు సోదాహరణంగా వివరించారు. చర్చల అనంతరం జెఇఓ శరత్ మాట్లాడుతూ కార్మికులకు ఇంతటి అన్యాయం జరిగిందని తమ దృష్టిలో లేదని, కొంత సమయం ఇస్తే తాము సమస్య పరిష్కారానికి తోడ్పడుతామని ఇఓ హామీ మేరకు ఆందోళన విరమించాలని విజ్ఞప్తి చేశారు. రాతపూర్వక హామీని ఇస్తామని సంపూర్ణంగా సమస్యల పరిష్కారానికి టిటిడి యాజమాన్యం తోడ్పడుతుందని తెలిపారు. దీంతో శుక్రవారం నాటి ఉదయం వందలాదిమంది కార్మికుల సమక్షంలో స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి కుమార్ చర్చల వివరాలను యాజమాన్యం ఇచ్చిన హామీలను కార్మికులకు వివరించారు. తాము మూడు నెలల్లో సమస్యలను పరిష్కరిస్తామని రాతపూర్వకంగా కార్మికుల సమక్షంలో సిఐటియు నేతలకు అందించారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, యూనియన్ గౌరవాధ్యక్షులు కందారపు మురళి ప్రసంగిస్తూ గత రెండున్నర ఏళ్లుగా పదేపదే విజ్ఞప్తులు చేసినా హామీలు మినహా సమస్యల పరిష్కారం కాలేదని గుర్తు చేశారు. స్వయంగా టీటీడీ ఇఓ హామీ ఇవ్వడం, జేఈఓ శరత్ చర్చలలో పాల్గొనడం, రాతపూర్వక హామీ ఇవ్వడంతో తాము దీక్షలను విరమిస్తున్నామని యాజమాన్యం బాధ్యతగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి. సుబ్రమణ్యం, ఎస్. జయచంద్ర, జి బాలసుబ్రమణ్యం, కే వేణుగోపాల్, మాధవ్, ఆర్ లక్ష్మి, ముని రాజా నాగ వెంకటేష్, బుజ్జి, సాయి లక్ష్మి జయంతి, రమేష్, వాసు, బాదుల్లా తో పాటు స్విమ్స్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రవి, మారి ముత్తు, సూరి, గోపి, జయమ్మ లతో పాటు స్విమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, సీఈవో గోపి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జె.వి.వి. ఆధ్వర్యంలో విద్యార్థులకు చేతి గడియారములు, జ్ఞాపికలు పంపిణీ.

గూడూరు (మనసులో మాట) మే 22:జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నందు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ అధినేత పొణకా దేవసేనమ్మ గారి దాతృత్వంలో పదవ తరగతి పరీక్షలలో స్కూల్ టాపర్ గా వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు 2000/- రూపాయల విలువగల చేతి గడియారం, మెమోంటో , జిప్ ఫైలు ముఖ్యఅతిథి మాజీ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి పొణకా దేవసేనమ్మ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.అనంతరం దేవసేనమ్మ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక వారు మా ట్రస్టు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు చేతి గడియారములు , మెమోంటో లు, జిప్ ఫైలు అందించడం చాలా సంతోషంగా ఉందని ఈ విద్యార్థులను చూసి రాబోవు విద్యార్థులు కూడా స్ఫూర్తి పొంది మనము కూడా ఒక వేదిక మీద బహుమతులు అందుకోవాలనే ఆలోచన రావాలని కోరారు. విద్యార్థులందరూ ఇష్టపడి చదివి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని మీరు స్కూల్ టాపర్ గా వచ్చినందుకు మీకు మంచి విద్యను అందించిన ఉపాధ్యాయులకు స్కూలుకు మంచి పేరు తీసుకురావాలనే ఉద్దేశంతోనే మిమ్మల్ని ప్రోత్సహించేందుకు ఈ బహుమతులు అందజేస్తున్నానని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక వారు ఈ కార్యక్రమం చేసినంతకాలం మా త్రాసు ద్వారా నిరంతరాయంగా సహకరిస్తామని తెలియజేశారు. విద్యార్థులు అందరూ కూడా ఇష్టపడి చదవాలని మీరు చదివిన స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో మీ ద్వారా అనేకమందికి సహాయం పొందేలా మీరు ఎదగాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, రామమోహన్, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, రజనీకాంత్, ఆనంద్, సుబ్రహ్మణ్యం, ఇబ్రహీం, ప్రభాకర్, సుబ్బారావు, ముని భాస్కర్, పుల్లంరాజు, స్కూలు ప్రధానోపాధ్యా యులు భారతి, కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈ నెల 24 న UPSC సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష -- 2026 నిర్వహణ

ప్రశాంత వాతావరణం లో పరీక్ష నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

మార్క్స్ కాపీ చేస్తే కఠిన చర్యలు

ఈ -- అడ్మిట్ కార్డు లేనిదే అభ్యర్థులు పరీక్షా హాలు లోనికి అనుమతించబడరు

పరీక్షా సమయానికి అర్ధ గంట ముందు వరకు పరీక్షా హాలులోకి అభ్యర్థులకు అనుమతి

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట)మే 22
ఈ నెల 24న జరగనున్న ఖూరాజ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష--2026 ను ప్రశాంత వాతావరణం లో నిర్వహించడానికి పగడ్బందీ ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఖూరాజ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష--2026 నిర్వహణ పై అసిస్టెంట్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్లు, లైసన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 24న ఆదివారం ఖూరాజ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష -- 2026 నిర్వహించాం జరుగుతుందని, ఈ పరీక్షలకు జిల్లాలోని 10 పరీక్షా కేంద్రాలలో 5,096 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు. పేపర్--1 ఉదయం 09:30 గంటల నుండి 11:30 గంటల వరకు, పేపర్--2 మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 04:30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్షా సమయానికి అర్ధగంట ముందు వరకు అభ్యర్థులను పరీక్షా హాలు లోకి అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్షా సమయాలలో జామర్ లు వినియోగించడం జరుగుతుందని, మార్క్స్ కాపీయింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షలు జరుగె సమయం లో పరీక్షా కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు. ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకురావాలని, లేకపోతే పరీక్షా కేంద్రంలో ప్రవేశం ఇవ్వబడదని సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, వైర్లెస్ హెడ్‌సెట్స్ వంటి వస్తువులు అనుమతించబడవన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు, త్రాగునీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండేలా సంబంధిత శాఖలు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

పరీక్షా కేంద్రముల వివరాలు:

1. శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల, టిటిడి, వెస్ట్ చర్చ్ రోడ్, బాలాజీ కాలనీ, తిరుపతి.
2. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ ఉ పి.జి. కళాశాల, (వింగ్-'ూ'), గా.ఎకి ఎదురుగా విశ్వవిద్యాలయం, శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, తిరుపతి
3. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ ఉ పి.జి. కళాశాల, (వింగ్-'దీ'), గా.ఎకి ఎదురుగా విశ్వవిద్యాలయం, శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, తిరుపతి.
4. ఎస్.వి. ఆర్ట్స్ కాలేజ్, (టి.టి.డి.), (వింగ్-'ూ'), బాలాజీ కాలనీ సమీపంలో, తిరుపతి.
5. ఎస్.వి. ఆర్ట్స్ కాలేజ్, (టి.టి.డి.), (వింగ్-'దీ'), బాలాజీ కాలనీ సమీపంలో, తిరుపతి.
6. ఎస్.వి. యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, ప్రకాశం భవన్, తారకరామ స్టేడియం దగ్గర, గా.ఎ యూనివర్శిటీ, తిరుపతి.
7. గా.ఎ.ఖ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, గా.ఎ విశ్వవిద్యాలయం, తిరుపతి చంద్రగిరి మెయిన్ రోడ్, తిరుపతి.
8. గా+ూ ఆర్ట్స్ కాలేజ్, వింగ్- ూ, కేశవాయనగుంట, శ్రీనివాస అళ్యాణమండపం దగ్గర, తిరుపతి.
9. గా+ూ ఆర్ట్స్ కాలేజ్, వింగ్- దీ, కేశవాయనగుంట, శ్రీనివాస అళ్యాణమండపం దగ్గర, తిరుపతి.
10. శ్రీ గోవిందరాజ స్వామి ఉన్నత పాఠశాల, టి.టి.డి పరిపాలనా భవనం ఎదురుగా, కె.టి. రోడ్, తిరుపతి

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, ఖూరాజ గాఎంవతీజవతీ న్యూఢిల్లీ జితేందర్ శర్మ, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, సెక్షన్ అధికారి, ఇతర సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న ఎండల తీవ్రత

వడదెబ్బతో భూపాలపల్లిలో నలుగురు మృతి

వరంగల్,మే22 తెలంగాణలో ఎండలు రోజురోజుకీ మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నిప్పులకొలిమిలా మారింది. భూపాలపల్లిలో వడదెబ్బతో ఒక్కరోజే నలుగురు మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. రేగొండ మండలం భాగిర్తిపేటకు చెందిన యాకూబ్(45), మొగుళ్లపల్లి మండలం పోతుగల్లుకు చెందిన సక్కమ్మ(59), చిట్యాల మండలం చల్లగరిగేకు చెందిన పోషయ్య, కాటారం మండలం శంకరంపల్లికి చెందిన సమ్మక్క(65) వడదెబ్బ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఒక్కరోజే 22 మంది వడదెబ్బతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొమ్మిది మంది వడదెబ్బ బారినపడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం సమయంలో బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ మరణాలు కూడా పెరుగుతున్నాయి. తీవ్రమైన ఎండలతో చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనులు చేసే కార్మికులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

రెండో వారం 'నో వెహికల్ డే' పాటించిన నిమ్మల

పాలకొల్లు నుంచి రైలులో విజయవాడకు రాక

అక్కడి నుంచి సైకిల్‌పై పార్టీ కార్యాలయానికి చేరిక

పాలకొల్లు,మే22: రెండో వారం 'నో వెహికల్ డే' సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు రైలులో ప్రయాణించారు. శుక్రవారం పాలకొల్లు నుంచి ట్రైన్‌లో సాధారణ ప్రయాణికులతో కలిసి విజయవాడకు మంత్రి చేరుకున్నారు. రామవరప్పాడు రైల్వే స్టేషన్ నుంచి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం వరకు సైకిల్‌పై వెళ్లారు. వరుసగా రెండో వారం కూడా నో వెహికల్ డే సందర్భంగా సుమారు 18 కిలోమీటర్ల మేర మంత్రి నిమ్మల సైకిల్ తొక్కారు. తాడేపల్లి దగ్గర నిమ్మలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఒకే సైకిల్‌పై ఇద్దరూ కూడా పార్టీ కార్యాలయానికి వెళ్లారు.జగన్ ఒక పిచ్చి తుగ్లక్ అంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మావిగన్ అంటే కూటమి భయపడటం లేదని.. ప్రజలే భయపడు తున్నారని తెలిపారు. అధికారం కోసం జగన్ ఎంతకైనా తెగిస్తారని మండిపడ్డారు. హత్యా రాజకీయాలు జగన్‌కు అలవాటన్నారు. అమరావతిలో జరుగుతున్న పనులు చూసి వైసీపీ అధినేతకు భయం మొదలైందని.. అందుకే అమరావతిపై విషం కక్కుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మళ్లీ సీఎం అయితే పొట్టేలు తలల స్థానంలో ప్రజల తలలు నరుకుతారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 11 సీట్లు కూడా రావని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

ధాన్యం అన్‌లోడింగా వెంటనే చేయాలి

బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆదేశం

ఆదిలాబాద్,మే22 వరి ధాన్యం అన్ లోడింగ్ పక్రియను వేగవంతం చేయాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆదేశించారు. శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలోని కార్తికేయ రైస్ మిల్లును తాండూర్ తహసీల్దార్ జ్యోత్స్న తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని అధికారులను కోరారు. గోదాములకు తరలించిన వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిలువ చేయాలని, తదుపరి ఆదేశాలు ప్రకారం తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట ఆర్ఐ బొలిశెట్టి పద్మజా, రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పెన్షన్లపై జగన్ అబద్ధాల ప్రచారం

వైసిపి హాయంలోనే 11 లక్షలు తొలగింపు

మండిపడ్డ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి,మే22 పెన్షన్‌లపై మాజీ సీఎం వైఎస్ జగన్

అవాస్తవాలు మాట్లాడుతున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు హయాంలో 6 లక్షల పెన్షన్లు తొలగించారని జగన్ పచ్చి అబద్ధం చెప్పారన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో ఏకంగా 11 లక్షల మంది నిరుపేదల పెన్షన్లను నిర్దాక్షిణ్యంగా తొలగించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మృతిచెందిన వారి పెన్షన్లు మాత్రమే రద్దయ్యాయని వివరించారు. కూటమి ప్రభుత్వంలో 22 నెలల్లో కొత్తగా 2.50 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తే.. 6 లక్షల పెన్షన్లు తొలగించారని జగన్ అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి÷ర్ అయ్యారు. ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో పెన్షన్ల కోసం రు.91 వేల కోట్లు ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వంలో 22 నెలల్లోనే రికార్డు స్థాయిలో రూ.63,157 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. జగన్ రెడ్డి అబద్ధపు ప్రచారాలను రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మవద్దని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు

నీట్ పేపర్ లీకేజలీలో దర్యాప్తు ముమ్మరం

లాతూర్‌కు చెందిన డాక్టర్ అరెస్ట్

ముంబయి,మే22 లీకైన నీట్ గెస్ పేపర్‌ను కొనుగోలు చేసిన ఒక డాక్టర్‌ను సీబీఐ అదుపులోకి తీసుకున్నది. ఆయన ఆసుపత్రిలో ప్రత్యేక క్లాసులు నిర్వహించి నీట్ గెస్ పేపర్ లీక్ చేయడంపై ప్రశ్నిస్తున్నది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన పీడియాట్రిషియన్ డాక్టర్ మనోజ్ శిరూరేకు ఇప్పటికే అరెస్టయిన ఎన్టీఏ కమిటీలో సభ్యుడైన పూణెళికు చెందిన ప్రొఫెసర్ పీవీ కులకర్ణి, ఆర్‌సీసీ క్లాసెస్ డైరెక్టర్ శివరాజ్ మోటెగావ్‌కర్‌తో పరిచయం ఉన్నది. ఈ నేపథ్యంలో తన మేనల్లుడు, మేనకోడలు కోసం నీట్ గెస్ పేపర్‌ను ఆయన కొనుగోలు చేసినట్లు సీబీఐ దర్యాప్తులో తేలింది. దీంతో గురువారం లాతూర్‌లో డాక్టర్ మనోజ్‌ను సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పూణెళిలోని తమ కార్యాలయానికి తరలించి ప్రశ్నిస్తున్నారు. ఆ తర్వాత ఢిల్లీకి తీసుకెళ్లి ఆయన అరెస్ట్‌ను ప్రకటించనున్నారు. కాగా, నీట్ పరీక్షకు కొన్ని రోజుల ముందు డాక్టర్ మనోజ్‌కు చెందిన లాతూర్‌లోని ఆసుపత్రిలో పీవీ కులకర్ణి ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు సీబీఐ తెలిపింది. ఆర్‌సీసీ క్లాసెస్ డైరెక్టర్ శివరాజ్ కుమారుడు కూడా ఈ క్లాస్‌లకు హాజరైనట్లు పేర్కొంది. ఈ ఆసుపత్రిలోనే నీట్ గెస్ పేర్ లీకైనట్లు సీబీఐ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో శివరాజ్ కుమారుడు, డాక్టర్ మనోజ్ మేనకోడలు, మేనల్లుడిని కూడా సీబీఐ అధికారులు విడివిడిగా ప్రశ్నించారు. మరోవైపు నీట్ పరీక్షకు ముందు కుమార్తె కోసం లీకైన ప్రశ్నాపత్రాన్ని రూ. 5 లక్షలకు కొనుగోలు చేసినట్లు భావురావు కదమ్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నాందేడ్‌లోని ఆ నివాసంపై సీబీఐ రైడ్ చేసింది. సుమారు ఎనిమిది గంటల పాటు జరిగిన సోదాల్లో కీలక పత్రాలను సీబీఐ అధికారులు పరిశీలించారు. భావురావు కుటుంబ సభ్యులను కూడా ప్రశ్నించారు. తదుపరి విచారణ కోసం పుణెలోని తమ కార్యాలయానికి రావాలని భావురావు, ఆయన కుటుంబ సభ్యులను సీబీఐ ఆదేశించింది. అయితే మే 3న నీట్ ఎగ్జామ్‌ను నిర్వహించగా పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 12న ఆ పరీక్షను ఎన్టీఏ రద్దు చేసింది. ఈ నేపథ్యంలో నీట్ పేపర్ లీక్‌లో పూణె, లాతూర్, నాందేడ్ వ్యక్తుల మధ్య సంబంధాలను సీబీఐ పరిశీలిస్తున్నది. నీట్ లీక్ పేపర్‌ను ఎంత మంది తల్లిదండ్రులు , ఎంతెంతకు కొనుగోలు చేశారు అన్నది దర్యాప్తు చేస్తున్నది.

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణం

ఆయిల్ మార్కెట్‌లో

ప్రమాదకరమైన 'రెడ్ జోన్'

న్యూఢిల్లీ,మే22: పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ ఆయిల్ మార్కెట్ త్వరలో తీవ్ర ప్రమాదకరమైన 'రెడ్ జోన్'లోకి ప్రవేశిస్తుందని ఇంటర్‌నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, వేసవి కాలంలో పెరగనున్న డిమాండ్ కారణంగా క్రూడ్ ఆయిల్ సప్లై స్తంభించి.. ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఆయిల్ సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నారు.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్, గ్యాస్ కొరత ఏర్పడ్డ సంగతి తెలిసిందే. రోజు రోజుకు సమస్య తీవ్రతరం అవుతోంది. యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఆయిల్, గ్యాస్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. అంతేకాదు.. ప్రపంచ వ్యాప్తంగా 20 శాతం నౌకలు ఆయిల్, గ్యాస్ రవాణా చేసే హోర్ముజ్ జలసంధి కూడా మూతపడింది. అమెరికా-ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ జలసంధి మూత పడటం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో ప్రతీరోజూ 13 నుంచి 14 మిలియన్ బ్యారెళ్ల క్రూడ్ ఆయిల్ సప్లై నిలిచిపోయిందని ఇంటర్ నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ తెలిపారు.హోర్ముజ్‌ను మళ్లీ తెరవకపోవటం.. నౌకలు ప్రయాణించడానికి ప్రత్యామ్నాయ దారులు లేకపోవటంతో సప్లై మరింత దారుణంగా పడిపోయిందని బిరోల్ అన్నారు. సప్లై నిలిచిపోవటం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆయిల్ నిల్వలు వేగంగా కరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి నెలలో ఐఈఏ, 32 సభ్య దేశాలు కలిసి మార్కెట్లోకి విడుదల చేసిన రికార్డు స్థాయి 400 మిలియన్ బ్యారెళ్ల అత్యవసర చమురు నిల్వలు కూడా పూర్తిగా హరించుకుపోయాయని ఆయన పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ సమయంలో బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట) మే 22
తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వెంకటగిరి నియోజకవర్గంలో, సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఎస్ఆర్)పై పార్టీ బిఎల్ఏలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి బూత్ స్థాయి వ్యవస్థ అత్యంత కీలకమని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి పాల్గొని బి.ఎల్.ఏలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పలత, పార్టీ సిఇసి సభ్యులు మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, "బి.ఎల్.ఎ అంటే పదవి కాదని. పార్టీ భవిష్యత్తును నిర్ణయించే అత్యంత కీలకమైన బాధ్యత" అని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త పూర్తి నిబద్ధతతో పనిచేస్తూ, బూత్ స్థాయిలో పార్టీ ఓట్లను అక్రమంగా తొలగించకుండా కాపాడాలని, అలాగే దొంగ ఓట్లను గుర్తించి తొలగించేలా చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఇటీవల హర్యానా, కర్ణాటక, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఓటర్ల జాబితాపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఎన్నో అక్రమాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కర్ణాటకలో ఒకే ఇంట్లో 150 ఓట్లు, హర్యానాలో ఒకే ఇంటి నంబరుపై 30 నుంచి 35 ఓట్లు నమోదైన ఘటనలు వెలుగులోకి వచ్చాయని గుర్తుచేశారు. ఎస్ఎస్ఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేసిన పార్టీలు తీవ్రంగా నష్టపోయాయని, మనం అలాంటి పరిస్థితులు రానీయకూడదని హెచ్చరించారు. ఎస్-ఎస్ఆర్ ప్రక్రియ సాధారణ ఓటర్ల జాబితా సవరణ కాదని, ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి జరిగే అత్యంత కీలకమైన ప్రక్రియ అని వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను స్వయంగా ధృవీకరించాలని, అర్హులైన కొత్త ఓటర్లను చేర్పించాలని, చనిపోయిన వారి పేర్లు తొలగించాలని, తప్పులను సరిచేయాలని సూచించారు. బి.ఎల్.ఓలతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ, ఓటర్ల సంతకాలతో కూడిన రికార్డులను సక్రమంగా అప్‌లోడ్ చేయించే బాధ్యత కార్యకర్తలదేనని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో గ్రామ సచివాలయ వ్యవస్థ, నవరత్నాల వంటి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసి ప్రజలకు చేరవేశామని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ కాలంలో జరుగుతున్న అరాచకాలు, స్వప్రయోజన రాజకీయాలు, దోపిడీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.కార్యకర్తలే పార్టీకి కళ్ళు, చెవులు లాంటి వారని, ప్రతి బూత్‌లో పార్టీని ముందుకు నడిపించే పూర్తి బాధ్యత వారి భుజాలపై ఉందని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. ప్రతిపక్షాల డైవర్షన్ రాజకీయాలను పట్టించుకోకుండా, పార్టీ ఓటు బ్యాంకును కాపాడుకుంటూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

బూత్ లెవెల్ ఏజెంట్ పదవి కాదు..
కీలక బాధ్యత

: రామ్ కుమార్ రెడ్డి

వెంకటగిరి మే 22 (మనసులో మాట):
తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని నేదురుమల్లి జనార్దన్ రెడ్డి బంగ్లాలో శుక్రవారం బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ నిర్వహించారు. ఈ నిర్వహణలో వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మరియు తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి 20 నుంచి 25 ఏళ్లకోసారి జరిగే ఎస్ఐఆర్ అత్యంత కీలక ప్రక్రియ అని పేర్కొన్నారు.వైయస్సార్సీపి బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమం శుక్రవారం స్థానిక నేదురుమల్లి నివాసం ఎన్ జే ఆర్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నేదురుమ ల్లి రామ్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ అర్హుల ఓట్లు కాపాడుతూ.. అనర్హుల పేర్లు తొలగించాలా ఎనుము రేషన్ ఫారాలు, రాతపూర్వకంగా ఫిర్యాదులు సంబంధిత అధికారులకు అందించాలని తెలియజేశారు.ఓటర్ల జాబితా సవరణలో బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. వైఎస్ఆర్సిపి హయాంలో కార్యకర్తలు ప్రజలకు నిస్వార్థ సేవలుఅందించారన్నారు.టిడిపి కార్యకర్తలు తమ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని విమర్శించారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగాఇంటింటికీ వెళ్లే పార్టీ బిఎల్ఎ లు జగన్ పాలన -- టిడిపి పాలన తేడాలు వివరించాలి.దొంగ ఓట్లు చేరినా అర్హుల ఓట్లు తొలగినా బాధ్యత బిఎల్ఏలదే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు బిఎల్వోలు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని రూరల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 22: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ
నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.కావున ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నామని తెలిపారు . అధిక నిరుద్యోగ యువతపై యువనేత నారా లోకేష్ గారు ప్రత్యేక శ్రద్ధ.23 నెలల కాలంలో 21లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు, 657 కంపెనీలు తీసుకువచ్చి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచేందుకు నారా లోకేష్ కృషి చేస్తున్నారు.
పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నెల్లూరు మురళి, నెల్లూరు రూరల్ టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు బిల్లుపాటి రవి, ఏఎంసీ డైరెక్టర్ భిమతాటి సుధాకర్,

శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యుడు సింహాద్రి నాయుడు, టిడిపి నాయకులు ఎంసీ సుబ్రహ్మణ్యం, పట్నం అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభినయ దర్శన వ్యవహారంపై విచారణ

● త్వరలోనే అసలు రంగు బయటపడతుంది
●హోం మంత్రి అనిత వెల్లడి

విశాఖపట్నం,మే22: క్రైస్తవ మత ప్రచారకుడు, నటుడు అభినయ్ దర్శన్ వ్యవహారంపై హోం మం త్రి అనిత స్పందించారు. అభిన య్ దర్శన్ వ్యవహారంలో విచా రణ జరుగుతోందని.. ఈ వ్యవ హారంలో రాజకీయ కోణంపైనా పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. కుట్రకోణం లేకపోతే కడప నుంచి అల్లూరి జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అమాయకపు గిరిజనులను అభినయ్ దర్శన్ నమ్మించి పాస్టర్ అవతారం ఎత్తారని.. ఆయనపై దాడి జరగకపోయినా జరిగిందని నమ్మించారన్నారు. అభినయ్ దర్శన్ వ్యవహారంలో ఎవరు ఉన్నారనేది త్వరలో బయటపడుతుందని తెలిపారు.దర్శన్‌పై క్రిమినల్ కేసులు ఉన్నాయని.
వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేశారని హోంమంత్రి వెల్లడించారు. ప్రభుత్వాన్ని బదనాం చేసే దృక్పథం ఏమైనా ఉందా అనే కోణంలో విచారణ జరుగుతోందని చెప్పారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఇటువంటి నాటకాలు చెల్లవని.. ఇలాంటి ఆలోచనలు ఇంకెవరికైనా ఉంటే మానుకోవాలని హితవుపలికారు. ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభినయ్ దర్శన్‌ను కస్టడీలోకి తీసుకొని విచారణ చేస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.